స్థాపితము 1926 రిజిష్టర్ నెం.-92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 16 సంచిక 153 * హైద్రాబాద్ 10—6—1963 సోమవారము * 4 పేజీలు 7 నయాపైసలు

భారతదేశంలో శ్రామికస్త్రీలు

న్యూఢిల్లీ, జూన్ 9

1951 నుండి ఒక దశాబ్దంలో వివిధరంగాలలో పనిచేసే స్త్రీలసంఖ్య 19 మిలియన్‌లు పెరిగినది. 1951లో వ్యవసాయం, గనులు, వివిధ ఉత్పత్తి సంస్థలు, నిర్మాణపుపనులు, రవాణా తదితర రంగములందు 40.4 మిలియన్‌ల స్త్రీలు పనిచేసేవారు. ఈ సంఖ్య పదేండ్లలోగా 59.5 మిలియన్‌లయినది. వ్యవసాయరంగంలోను ఇతరవృత్తులలోను పనిచేసే స్త్రీలసంఖ్య పెరుగుతున్నది. వ్యవసాయ రంగంలో 1951లో 18.4 మిలియన్‌లుండగా 1961లో వీరి సంఖ్య 23.1 మిలియన్‌లు అయినది.

బంగారు కంట్రోలు నిబంధనలపై మురార్జీ అభిప్రాయం

మద్రాస్, జూన్ 9

బంగారు కంట్రోలు నిబంధనలు కొందరు విధిస్తున్న మార్గములో విజయవంతం కాకపోవచ్చు కాని తాము తలచిన విధముగా సత్ఫలితాలనే సాధిస్తున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి మురార్జీదేశాయి అన్నారు. ఇంకా మనదేశములో దాచబడిన బంగారం ఉన్నదనడంలో సందేహం లేదని ఈ బంగారాన్ని దాచిఉంచిన వారు లాభపడలేదన్నది నిజమని దేశాయి ప్రకటించారు. కొంతకాలమైతేకాని వారికి ఈ యదార్థం అవగతం కాగలదన్నారు వీరు.

దేశరక్షణకృషికి దోహదమివ్వడానికే ఈప్రయత్నం

తెలంగాణా ప్రాంతంలోని జిల్లా పరిషత్తులలో

శిక్షితులుకాని పట్టుభద్రుల సర్వీసును క్రమబద్ధంచేయాలి

విద్యాశాఖ జాయింట్ డైరెక్టరుకు ప్రభుత్వోపాధ్యాయ సంఘంచే మెమొరాండం సమర్పణ

హైద్రాబాదు, జూన్ 9

జూన్ 4 న రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘముతరఫున, సంఘపు అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. యోగీంద్ర, జాయింట్ స్టాఫ్ కౌన్సిలు సభ్యులు శ్రీ వామనరావు అంజుట్టి మరియు హైద్రాబాదుజిల్లా ఉపాధ్యాయ సంఘము అధ్యక్షులు శ్రీ సి. రామయ్య విద్యాశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ యల్. బుల్లయ్యను కలిసి, తెలంగాణా ప్రాంతంలో జిల్లా పరిషత్తు పాఠశాలలలో పనిచేయుచున్న "అన్ ట్రెయిండ్ గ్రాజ్యుయేట్ల" సర్వీసు దుస్థితిని గురించి సమగ్ర విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

డి.పి.ఐ. మెమొరాండంలో నిబంధనలను సానుభూతితో పరిశీలిస్తామని హామీ యిచ్చారు.

మెమొరాండంలోని అంశాలు

"ఉపాధ్యాయుల కొరతవలన 1-11-1956 తర్వాత ఎమర్జెన్సీ నియమములద్వారా తెలంగాణా ప్రాంతములో శిక్షితులుకాని పట్టభద్రులు, మెట్రిక్యులేట్లు నియమింపబడ్డారు.

పట్టభద్రులు శిక్షితులయ్యేదాక ఇంక్రిమెంట్లకు అర్హులుకారనే పరతుపై 1-11-1958 పూర్వము రూ. 65-175 స్కేలులో రు. 85 వేతనముపై నియమింపబడ్డారు

ఇదే గ్రేడు 1-11-1958 తర్వాత రు. 90-200 గ పూరి, రు. 90 వేతనముపై పట్టభద్రులు నియమింపబడ్డారు.

1-12-59 నుండి సెకండరీ పాఠశాలలు జిల్లా పరిషత్తులకు మార్చబడిరు. 90 వేతనముపై ఉపాధ్యాయులు నియమింపబడుతూవచ్చారు.

1-11-61 తర్వాత ప్రభుత్వము పే స్కేళ్ళను సవరించి శిక్షితులుకాని పట్టభద్రులకు రు. 80-150 గ్రేడులో రూ 100 వేతనమివ్వాలని నిర్ణయించింది.

కాని న్యాయముగా వీరికి రూ 130-250 స్కేలులో, రు. 130 సంక్రమించవలసిన ది. క్రొత్తస్కేళ్ళకు సంబంధించిన ఆర్డర్లు పరిషత్తులలో అమలుపర్చాలని 1 సంవత్సరం ఆలస్యముగా జేరుటచే, శిక్షితులుకాని పట్టభద్రులకు రు. 130 మూలవేతనంపై జిల్లా పరిషత్తులు నియమిస్తూవచ్చాయి

కాని ప్రభుత్వ ఆదేశం దృష్ట్యా వీరందరి జీతములు రు. 100 కు తగ్గించబడి, అదనముగా కోసినదాన్ని రు. 30 ఉపాధ్యాయులు బాకీపడవలసివచ్చింది.

వరంగలు మొదలగు కొన్ని జిల్లా పరిషత్తులలో ప్రతిసంవత్సరము వేసవి కాలపు శెలవులముందు ఉపాధ్యాయుని తొలగించి, క్రొత్త సంవత్సరములో తిరిగి నియమించి, ఆ ఉపాధ్యాయునికి వేసవికాలం జీతంలేకుండా చేయడం పరిపాటిఅయింది.

డి. పి. ఐ. చే నియమింపబడిన ఉపాధ్యాయులకు వేసవికాల జీతములు లభ్యంకావడం, పరిపత్తు ఉపాధ్యాయులకు లేకపోవడం అసమంజసం.

ఉపాధ్యాయులలో చాలామంది 20 సంవత్సరముల వయస్సునుదాటి ప్రభుత్వములోని యే యితర శాఖలలోకైనా ప్రవేశించుట పనస్సు బుగ చేయబడ్డారు."

యూనియన్ విద్యాశాఖ డైరెక్టరుకు ప్రధానాంశాల విజ్ఞాపన చేసింది.

1. కనీసం 6 నెలలు సర్వీసుఉన్న జిల్లా పరిషత్తులలో శిక్షితులుకాని పట్టభద్రులకు కేవలజీతము లభించాలి,

2. ఏప్రిల్ 1961, 62 లలో తొలగింపబడి తిరిగి నియమింపబడ్డ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు వేసవి జీతము లభించి మొత్తము అంతరాయములేని సర్వీసుగా పరిగణింపబడాలి.

తెలంగాణలో 1-11-56 తర్వాత విద్యాశాఖ డైరెక్టరుచే నియమింపబడ్డ శిక్షితులుకాని పట్టభద్రుల సర్వీసును రెగ్యులేటు చేసిన, పబ్లిక్ సర్వీస్ కమిషను ముందు హాజరవ్వాలనే పరతును సడలించాలి.

4. డిసెంబర్ 1959 తర్వాత పరిషత్తులలో నియమింపబడ్డ అన్‌ట్రెయిండ్ పట్టభద్రుల సర్వీసును క్రమబద్ధం చెయాలి.

5. విద్యాశాఖ పరిషత్తులనే డి. పి. ఐ. చే నియమింపబడ్డ గ్రాజ్యుయేట్లకు శిక్షణాసౌకర్యాలు కల్పించాలి.

ఓజార్‌లో మిగ్ ఎయిర్ ఫ్రేం ఫ్యాక్టరీ

రక్షణ మంత్రి చ్యవన్ సందర్శన

నాసిక్, జూన్ 9

ఇచ్చటికి 12 మైళ్ళ దూరంలోగల ఓజార్ గ్రామంలో రష్యన్ సహాయముతో ఏర్పరచబడనున్న మిగ్ ఎయిర్ ఫ్రేంఫ్యాక్టరీ స్థలాన్ని రక్షణ మంత్రి వై. బి. చ్యవన్ నేడు చూచారు.

రక్షణమంత్రి వెంట ఉత్పత్తిశాఖ స్టేట్ మంత్రి కె. రఘురామయ్య, రక్షణ మరియు ఆర్థిక సమన్వయశాఖ ఉపమంత్రి ఆర్. జగన్నాథరావు, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎమ్.ఎస్. కన్నమ్‌వార్ ఈ గ్రామానికి వెళ్లారు. వీరికి ఎయిర్‌కమడోర్ బి. ఎమ్. భరద్వాజ్ 7 వేల ఎకరాల ఫ్యాక్టరీ స్థలాన్ని చూపించారు. ఈ ప్రాజెక్టు పని త్వరగాచేపట్టి పూర్తి చేయించడం గూర్చి శ్రీ రఘురామయ్య మరియు జగన్నాథరావు రాష్ట్ర అధికారులలో చర్చించారు.

మిగ్ ఏరో ఇంజన్ ఫ్యాక్టరీ ఒరిస్సా రాష్ట్రంలోని కోరాపుట్‌లో ఏర్పరచబడుతుంది.

చవాన్‌కు గుండెపోటు

బొంబాయి, జూన్ 9

భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నాసిక్‌లో నేటిఉదయం స్వల్ప గుండెపోటుకు గురి అయినారు.

డాక్టర్లు శ్రీ వై. బి. చ్యవన్‌కు రెండు రోజులు విశ్రాంతి తీసుకొమ్మని సలహా ఇచ్చారు.

నాసిక్ జిల్లాలో 2 రోజులు పర్యటి చుటకయిరక్షణమంత్రి శ్రీ చ్యవన్ నాసిక్‌కు వెళ్ళారు. గుండెపోటుపచ్చిన కారణంగా ఆయన తమ కార్యక్రమాన్ని రద్దు చేసుకొని రహదారిబంగళాలో విశ్రాంతి తీసుకొంటున్నారు.

రక్షణమంత్రిసతీమణి శ్రీమతి వేణుతాయ్ చ్యవన్, మహారాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ డి. ఎస్. దేశాయ్, రాష్ట్రాంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ పి. కె. స్వాంత్, బొంబాయి సెంట్రల్ జాతీయ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ వి. పి. పోప్‌హాలే, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్‌ను చూచుటకై నేటి ఉదయం నాసిక్‌కు వెళ్ళారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యస్. కన్నంవార్ నాసిక్‌లోనే ఉన్నారు.

హోంమంత్రిచే దేవులి శిబిర సందర్శన

దేవులి (రాజస్థాన్), జూన్ 9

నేటిఉదయం ఇక్కడి సైనీయుల శిబిరాన్ని కేంద్ర హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి దర్శించారు. ఈ శిబిరంలోని సైనీయులు వీరికి స్వాగతం చెప్పారు. తమకు మంచిభోజనందొరుకుతున్నదని, శిబిరనిర్వాహములు బాగానే చూచుకుంటున్నారని చెప్పారు. తమకు ఎట్టి ఇబ్బందులు లేవన్నారు. శిబిరంలో కొంతమంది తమను చైనాను పంపవద్దని ఒక పిటిషన్‌లో తెలుపుకున్నారు. హోంమంత్రి రెండుగంటల సేపు ఈ శిబిరంలో గడిపారు.

పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ల సమస్య

హైద్రాబాదు, జూన్ 9

నేటినుండి క్రొత్త విద్యాసంవత్సరము ప్రారంభమగుచున్నది. పాఠశాలలు వివిధ విద్యాసంస్థలు నేడు తెరవబడుతాయి.

పాఠశాలల్లో ముఖ్యంగా 6 వ తరగతి మరియు 9 వ తరగతిలో విద్యార్థుల ప్రవేశమునకై ఎక్కువ ఒత్తిడి ఉండగలదు. ప్రయివేటు సూళ్ళలో అడ్మిషనులు దాదాపు ఈపరికే పూర్తి అయినవి. ఇక ప్రభుత్వ పాఠశాలలే మిగిలిఉన్నాయి. ఇంగ్లీషుమీడియము గల ప్రభుత్వపాఠశాలలు చాలా కొద్ది మాత్రమే. ప్రయివేటు పాఠశాలలలో వసతి సౌకర్యము కొరతకన్నా ప్రభుత్వ పాఠశాలలకు ఈకొరత అధికముగా కలదు. ఆర్.టి.సి. బస్సులలో వయోవృద్ధులకు రాయితీ ఇప్పటికీ కలదు. పాఠశాలలు సమయమును పదిగంటలకు లేదులు 9 నుండి పగలు 3 గంటలకు మార్చవలెనని ఈ మధ్య ఒక సూచన చేయబడినదా యిది అమలు జరుగుటలు కాన్పించలేదు. యిందు వలన బస్సులలో రద్దీ ఇంకా పెరుగగలదు.

పోస్టుమన్ దేశభక్తి

అవాంతర పరిస్థితి మరిసేవరకు ఆగోచిత విరాళం

సికింద్రాబాదు, జూన్ 9

చైనా దురాక్రమణ చర్యల దృష్ట్యా దేశంలో తలెత్తిన అవాంతర పరిస్థితులు సర్దుబాటు అయ్యేంతవరకు తనకు సైకిల్ అలవెన్సు, పెన్సిల్ ఖర్చుక్రింద ప్రతినెలా వచ్చే రూ. 4-10 నయాపైసలు మొత్తమును రక్షణ నిధికి విరాళంగా యివ్వనిశ్చయించినట్లు, సికింద్రాబాదులోనిపోస్టుమన్ శ్రీ మహ్మద్ అక్బర్ ఖాన్ హైద్రాబాదు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంటుకు వ్రాసినలేఖలో తెలియచేశారు. ఈ లేఖ ప్రతులను పత్రికాధిపతులకు కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్‌కు, ఆంధ్ర సర్కిల్ పి.యం జి. శ్రీ సారంగపాణి, కేంద్ర కమ్యూనికేషన్‌ల మంత్రి శ్రీ జగజీవన రాంకు పంపారాయన.

హిందీకి వ్యతిరేకత

ఎక్కువ కాలం నిల్వజాలదు

మద్రాస్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి ప్రకటన

మద్రాస్, జూన్ 9

హిందీని అధికార భాషగా ప్రవేశపెట్టడానికి వ్యతిరేకత మనదేశంలో ఏకొద్ది ప్రాంతాలలో మాత్రమే కలదని ఈ వ్యతిరేకత తప్పుగా అర్థంచేసుకొనుట రాజకీయదురుద్దేశాలతోకూడుకొని ఉన్నదున యెక్కువ కాలము నిలువలేదని నమ్మకముకలిగియుగలదని కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి అన్నారు.

నేటి హిందీ వ్యతిరేకులు తమ దృక్పథాన్ని మార్చుకొని ప్రబలముగా హిందీ ఉద్యమం బలపరచేవారు కాగలరని తాము ఆశిస్తున్నామన్నారు శ్రీ దేశాయి.

నేటిఉదయం ఇచ్చట దక్షిణభారత హిందీ ప్రచార సభ భవనంలో గాంధీ మండపాన్ని ఆవిష్కరిస్తూ భారతఆర్థిక మంత్రి దేశప్రజలలో 69 శాతం హిందీని అర్థం చేసుకుంటారని 40 శాతం మాట్లాడుతారని అందువల్ల అఖిల భారత భాష కాగలది నునకు హిందీ ఒక్కటేనని ప్రకటించారు ఐతే ప్రభుత్వ [illegible] సంతాన ప్రవేశపెట్టదలచడం లేదు. ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారాను అనుకూల వాతావరణాన్ని కల్పించడంవల్లనే హిందీ వ్యతిరేకత ను నిర్మూలించడమవుతుంది. హిందీ ఏ ఇతర భారతీయ భాషను అణచబోదు. ఆవిధంగా తలపడ బోరు పాలకాగలదు. హిందీని ప్రవేశపెట్టిన తద్వారా తమిళం లాంటి భాషలు ఇంకా అభివృద్ధి చెందుతాయి.

తమిళనాడునుండి మిగతాదేశంనుండి వేరు చేయాలనే ఉద్యమకారులుహిందీ వ్యతిరేకతను వాడుకుంటున్నారు. ఏ కారణం చూపినయినా ఎవరుగూడా భారతదేశ ఐక్యతకు భంగం కలిగించలేరు. అట్టి అవకాశం ఇవ్వబడదు. దేశ ఐక్యతయే ప్రధానము-దీనిని బలపరచుటకయి అన్ని విధాలా కృషి చేయాలి అని శ్రీ దేశాయి కోరారు.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి ఆర్. వెంకట్రామన్ ఈకార్యక్రమానికిఅధ్యక్షత వహించారు. దేశసమైక్యతను పాదేశిక సమగ్రతను పరిపోషించడానికి పార్లమెంటు ఆమోదించిన అధికార భాషాబిల్లు తోడ్పడదని వీరన్నారు.

చైనా గగన పరిధిని భారతవిమానం అతిక్రమించినదట

హాంగ్‌కాంగ్, జూన్ 9

టిబెట్‌కు పశ్చిమ దిశనుండి గత గురువారంనాడు భారత విమానం ఒకటి తన గగన పరిధిని అతిక్రమించిందని నవచైనా వార్తాసంస్థ నిన్న ఆరోపించింది.

పనప్తిలో కిండర్ గార్టెను స్కూలు

మహబూబ్‌నగర్, జూన్ 9

వనపర్తిలో రవీంద్ర విద్యాకమిటీచే ఇంగ్లీషుమీడియంలో కిండర్ గార్టెను మరియు ప్రాథమిక పాఠశాల ఈనెల నాల్గవ వారమునుండి ప్రారంభించబడుతుంది. వనపర్తిలో బాలురు మల్టిపర్పస్ హైస్కూలు, బాలికల ఉన్నత పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాల ఒక పాలిటెక్నిక్కు కలవు. క్రొత్తగా ఏర్పరచబడే కిండర్ గార్టెన్ స్కూలు నిర్వహించే రవీంద్ర విద్యాకమిటీకి అధ్యక్షులు ఎం. వీరయ్య అడ్వొకేట్, కార్యదర్శి వి. బాల్‌రెడ్డి అడ్వొకేట్.

ఉపాధ్యాయులు ఎం. జగన్నాథరెడ్డి, సహాయ కార్యదర్శి రామకృష్ణారావు కోశాధ్యక్షులు కె. రామారెడ్డి సభ్యులు, కె. ముత్యాలరెడ్డి. డాక్టర్ బాలకృష్ణ, మహ్మద్ అంధీ, ఆర్. నారాయణప్పగౌడ్, ఎస్. శంకరయ్య.

తుఫాన్‌లో 11 వేల మందికి పైగా గల్లంతు

తూర్పుపాకిస్తాన్ గవర్నర్ వెల్లడి

చిటగాంగ్ (తూర్పుపాకిస్తాన్) జూన్ 9

తూర్పుపాకిస్తాన్‌లో గత నెల 29న సంభవించిన తుఫాన్ ప్రమాదంలో 11,942 మంది మరణించటమో, లేక తప్పిపోవడమో జరిగిఉండుటందని తూర్పుపాకిస్తాన్ గవర్నర్ గత రాత్రి యిక్కడ ప్రకటించారు.

హైద్రాబాదు యాజ్‌బెస్టాస్ సంస్థ సాధించిన ప్రగతి

వస్తూత్పత్తి 50 శాతానికి పెరుగుదల

హైద్రాబాదు, జూన్ 9

హైద్రాబాదు యాజ్‌బెస్టాస్ సిమెంట్ పొడక్ట్స్ లిమిటెడ్ సంస్థ 1962-వ సంవత్సరంలో యెక్కువ వస్తూత్పత్తినిచేయగలిగింది. ఈసంస్థలో జరిగినకృషిని పరిశీలిస్తే మామూలుగా సాగే ఉత్పత్తికన్నా 50 శాతమునుంచి నట్లు తెలుస్తున్నది. యేటారూ. 140 లక్షల విలువ చేయు వస్తువులు తయారయ్యేవి. ఈ యేడాది పి టి వి లువ రూ॥ 2 వందల లక్షలకు పెరిగిది. ఈ సంస్థకు ఆ సంవత్సరం రూ॥ 18.44 లక్షలు నికర లాభం వచ్చింది. అంతకు ముందు సంవత్సరంలో రూ॥ 7.29 లక్షలు నికరాదాయం వచ్చిందని యాజ్‌బెస్టాస్‌సంస్థ విడుదల చేసిన ప్రకటనలో తెలుపబడినది. సంస్థ అభివృద్ధికి తదితర ఖర్చుల నిమిత్తం కేటాయించబడ్డ మొత్తాలు సంస్థ భవిష్యత్ కార్యక్రమం గురించి ప్రకటనలో ప్రస్తావించబడినది.

అత్యవసర పరిస్థితి కొనసాగింపు కారణాల వివరణ

ప్రజలుఅధిక పన్నుల చెల్లించిఎక్కువ త్యాగాలు చేయక తప్పదని హోం మంత్రి హెచ్చరిక

కోటా, జూన్ 9

దేశరక్షణ శక్తిని పెంపొందించేందుకు వీలుగా నేటి అత్యయిక పరిస్థితి ఉపయోగించుకొనబడుతున్న దేకాని అత్యవసర పరిస్థితి పేరుతో భారతరక్షణ నిబంధనల దుర్వినియోగపరచిన సంఘటన ఒకటి గూడా లేదని కేంద్ర హోంమంత్రి లాల్‌బహద్దుర్ శాస్త్రి ఇచ్చట పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితిని కొనసాగించడంలో చెడు ఏమీ లేదని ఏ పార్టీగాని లేక వ్యక్తిగాని ప్రభుత్వపక్షం ఈఅత్యయిక స్థితిని స్వార్థానికి వాడుకున్న ఉదాహరణల చూపలేరని ధాలెంజి చేశారు.

ప్రపంచ వ్యవహారాల భారతీయ సమితిలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టులు మినహా ప్రభుత్వం తీసుకున్నఅత్యవసర అధికారాలను బలపరచాయని, చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన అసాధారణ పరిస్థితుల ఎదుర్కొనడానికి మాత్రమే ప్రభుత్వం ఈఅధికారాల వినియోగిస్తున్నదని వీరు స్పష్టం చేశారు.

"దేశరక్షణ చైతన్యతత్పరతాపరిస్థితులు తీసుకొనడానికి అత్యవసర పరిస్థితి ప్రకటించడమైంది. ఆపరిస్థితి తోనే ఇంకా కొనసాగి పబడుతున్నది. ఏ రాజకీయ పక్షానికి నష్టం కలిగించడానికి కాని లేక ఏ ఒకరికి వ్యతిరేకముగాకాని ఈపరిస్థితిని వినియోగించుకొనడం జరుగడం లేదు. అత్యవసర స్థితిని ఎత్తివేసిన పరిస్థితుల తీవ్రతను ప్రజలు గ్రహింపవలెను. రక్షణ వ్యవస్థను బలపరచడానికి అన్ని విధాలా కృషి చేయవలెను. రక్షణ సన్నాహాలకు ఏవిధంగానుభంగంకలిగించరాదు" అని శ్రీ శాస్త్రి వివరించారు.

సరిహద్దులలోని అస్థిమిత అస్థిరపరిస్థితులు ఇప్పట్లో అంతమయ్యేటికావు. దీర్ఘకాలం ఈ పరిస్థితి ఉండగలదు. అదువల్ల దేశాన్ని సైనికంగా ఆర్థికముగా పటిష్ఠంచేయాలి. పాకిస్తాన్ ఒకవైపు తన రక్షణశక్తి పెంచుకొనడానికి సైనికవ్యయాన్ని రెట్టింపు చేస్తున్నది. ఇటీవలి సంప్రదింపులు విఫలమైన తర్వాత పాకిస్తాన్‌ధోరణి మరీ విపరీతంగా మారిందిఅని హోంమంత్రి అన్నారు.

చైనా పరిస్థితిఎట్టిదో అంతాఎరుగుదుము. చైనా ఎప్పుడు ఏ విధంగా ప్రవర్తించగలదో మనము ఊహించలేము కూడా. ఇట్టి పరిస్థితులలో పూర్తి సరిహద్దు అస్థిమితముగా ఉన్నస్థితిలో మన శక్తిని పెంపొందించుకొనడం ఎక్కువ త్యాగాలు చేయడంకన్నా వేగిరత్వం తరములేదు. ప్రజలపై పన్నులభారం హెచ్చిన మాట నిజమే. దేశ స్వాతంత్ర్య రక్షణకు మన స్వేచ్ఛకొరకై ఈ మూల్యాన్ని చెల్లించకతప్పదు. క్రొత్త బడ్జెటు ప్రతిపాదింపబడక ముందు

[చివరపేజీ చూడుడు]

ఉపఎన్నికల ఫలితాల సమీక్ష

1962 జనరల్ ఎన్నికల తర్వాత ఇప్పటివరకు 57

న్యూఢిల్లీ, జూన్ 9

1962 జనరల్ ఎన్నికలు జరిగినప్పటినుండి ఇప్పటివరకు లోకసభకు 10. శాసనసభలకు 47 ఉప ఎన్నికలు జరిగాయి.

లోకసభకు జరిగిన పదిఉపఎన్నికలలో కాంగ్రెసు నాల్గు, జనసంఘం ఒక స్థానాన్ని కోల్పోగా స్వతంత్ర పార్టీ రెండుస్థానాలను, సోషలిస్టులు 1 డి. ఎమ్. కె. 1, ఇండిపెండెంటు 1 స్థానాన్ని గెల్చుకున్నారు.

శాసనసభలకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెసు మూడుస్థానాల నుండి పి. ఎస్. పి. రెండు స్థానాలను గెల్చుకున్నది. అఖిలపక్షకొండనాయకుల సభ రెండుస్థానాలను ఇండిపెండెంట్లు రెండుస్థానాలను కోల్పోయారు. స్వతంత్రపార్టీ ఒక స్థానాన్ని కోల్పోయింది.

దేశములో అత్యవసర పరిస్థితి ప్రకటింపబడిన తర్వాత 41 1, ఉప ఎన్నికలు జరిగాయి వీనిలో ఏడు లోకసభకు, 34 శాసనసభలకు జరిగాయి. లోకసభకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెసుమూడుస్థానాలు కోల్పోయింది. జనసంఘం ఒక స్థానాన్ని కోల్పోయింది. స్వతంత్ర పార్టీ 1, సోషలిస్టులు1, ఇండిపెండెంట్లు 1 స్థానాల గెల్చుకున్నారు—

శాసనసభలకు జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెసు మూడు స్థానాలను పి. ఎస్. పి. ఒకస్థానాన్ని గెల్చుకున్నది.

మౌంట్ అబూలోస్వల్ప భూకంపం

ఉదయపూర్, జూన్ 9

మౌంట్ అబూ ప్రాంతంలో నేడు మధ్యాహ్నం 1 13 గంటలకు స్వల్పముగా భూమి కంపించింది. ఈ భూప్రకంపనం 23 సెకండ్లపాటు వున్నది. ఈ సంఘటనవల్ల జననష్టమైనట్లు గాని ఆస్థినష్టమైనట్లుగాని వార్త చేరలేదు.

వ్యవసాయేతర పరపతి సంఘాల నిర్వహణ

అభివృద్ధి కార్యక్రమ పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 9

వ్యవసాయేతర ఋణ వ్యవహారాల రంగంలో సహకార సంఘాల నిర్వహణను గురించి పరిశీలన జరపడానికీ, ఈ సంఘాలు కట్టుదిట్టమైన పద్ధతిలో శీఘ్రముగా అభివృద్ధిచెందడానికి తీసుకోవలసిన చర్యలను సూచించడానికిగాను కేంద్ర సమాజాభివృద్ధి సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒక పరిశీలన బృందాన్ని నియమించింది. ఈ పరిశీలన బృందానికి బొంబాయి [గిర్గామ్] లోని సరస్వత్ సహకారక్యాంకు [లిమిటెడ్]కు చెందిన శ్రీ పి వి. వాడ్డే అధ్యక్షులుగా ఉంటారు.

ఈ బృందం పట్టణ సహకారక్యాంకులు, ఉద్యోగుల పరపతి సంఘాలతో సహా పలుసహకార వ్యవసాయేతర పరపతి సంఘాల ఏర్పాటు, నిర్వహణ విషయమై పరిశీలన జరుపుతుంది. కట్టుదిట్టమైన పద్ధతులలో ఈ సంఘాలు అభివృద్ధిపరిచే నిమిత్తం నిర్దిష్టమైన చర్యలనుగురించి విధాలుచెయ్యడమే కాకుండా ఈ బృందం తృతీయ, చతుర్థ పంచవర్ష ప్రణాళికలకాలంలో ఇటువంటి ఏర్పాటుకు సంబంధించి కార్యక్రమాలను సూచించి ఈ రంగంలో సాధించవలసిన లక్ష్యాలను రూపొందిస్తుంది. వ్యవసాయేతర రంగములోని సహకారసంఘాలు, ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్న సహకార సంఘాల మధ్య సమన్వయం ఏర్పడేందుకు అనువైన చర్యలను సూచించడానికి ఈ బృందం సూచిస్తుంది.

పట్టణ సహకారక్యాంకులు, ఉద్యోగుల పరపతి సంఘాలతోకూడిన ఈ వ్యవసాయేతర పరపతి సంఘాలు కొన్ని సందర్భాలలో గణనీయమైన అభివృద్ధి సాధించాయి.

అభివృద్ధినిరోధకపార్టీలతో పి.ఎస్.పి. పొత్తుకలుపదు

రాజకీయ పరిస్థితిపై ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ గోరే ప్రకటన

భోపాల్, జూన్ 9

స్వతంత్రపార్టీ లేక భారతీయ జనసంఘంతో తమ పార్టీ పొత్తు కలుపబోదని ప్రజా సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్. జి. గోరే స్పష్టం చేశారు.

అభివృద్ధి నిరోధక పక్షాలు, సోషలిస్టు పక్షాలు వ్యతిరేకించే గ్రూపులతో పి. ఎస్. పి. చేసులు కలిపే పక్షులో చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి ప్రజలలో కల్పించవలసిన విశ్వాసాన్ని తాము ఏర్పరచలేక పోవచ్చని ఈ పి. ఎస్. పి. నాయకుడన్నారు.

పి.ఎస్.పి. సభలో దేశ రాజకీయ పరిస్థితిపై అధికారముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ గోరే పైవిధంగా ప్రకటించారు. ఈతీర్మానాన్ని పార్టీ కేంద్ర కార్యవర్గం పరిశీలించి ఆమోదించినది. దీనికి వెలిగేట్లు దాదాపు 41 సవరణల ప్రతిపాదించారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ పి.సి. ఘోష్ ప్రతిపాదించిన సవరణ వీనిలోఒక్కటి మినహాయించబడినది. దీనిని వేరే తీర్మానముగా స్వీకరిస్తే బాగుంటుందని బైర్ మెన్ అశోక మెహతా సూచించారు.

ప్రస్తుతం ఏర్పడిన క్లిష్టతలు అధికార పక్షపు అనసర్థత అనుసరించిన తప్పుడు విధానాలవల్ల ఏర్పడినవని ఇదువల్ల అభివృద్ధినిరోధకవర్గాలు బలపడి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని తటస్థ విధానాన్ని వ్యతిరేకించుటలోబలాన్నినింపుకుంటున్నాయని ఈ అధికార ముసాయిదా తీర్మానంలో ఉల్లేఖింపబడినది.

అధికార పక్షాన్ని వ్యతిరేకించిదానికి అధికారానికి ప్రతిగా నిలబడగల ప్రతిపక్షం నేడు అవసరమని, ప్రజలకు ఈ దృక్కోణంలో నాయకత్వం వహించడానికి పి. ఎస్. పి. కృషిచేయాలని, పరిపాలనలోను ప్రజాజీవనంలోను పరిశుద్ధతను సాధించాలని ఈ తీర్మానంలో నివరింపబడింది.

సాంకేతికంగా, శాస్త్రీయంగా అభివృద్ధిని పూరించుకోవాలి

రక్షణమంత్రి శ్రీ చ్యవన్ ఉద్బోధ

నాసిక్, జూన్ 9

విదేశీ దురాక్రమణదారుల నుండి జాతిని రక్షించుటకు సాంకేతికవిద్య ఎంతో ప్రయోజనకారి అని, రైతుల పిల్లలు సాంకేతిక శిక్షణను పొందుతుండటం తమకు ఆనందాన్ని కలిగిస్తున్నదని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నిన్న తెలిపారు. వీరు పి.వి.పి.లో సహకార చక్కెరఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. వ్యవసాయము కానివ్వండి పరిశ్రమలు కానివ్వండి సాంకేతికముగా శాస్త్రీయముగా అభివృద్ధిపరచబడాలి. ఉత్పత్తిని హెచ్చించాలి. అతవరకు రక్షణ అవసరాలు తీరవని జాతి అభివృద్ధి చెందదని శ్రీ చ్యవన్ అభిప్రాయపడినారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి మహారాష్ట్రలో పద్నాలుగు చక్కెరఫ్యాక్టరీలు ఏర్పరచబడుతున్నాయని తెలిపారు. సహకార సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని యిస్తున్నదన్నారు.

చైనా సవాలును ఎదుర్కొడానికి గ్రామాల వజ్ర సంకల్పం

భారతదేశంపై దురాక్రమణ ద్వారా చైనా సాధించదలచిన ప్రధాన లక్ష్యం ప్రణాళికా బద్ధమైన మన అభివృద్ధి కార్యక్రమాలకు భంగం కలిగించడమే, మన వనరులన్నింటినీ సైనిక శక్తి పెంపొందింప చేసుకోవడానికి మళ్ళింప చేయడానికే అన్న విషయం భారతజాతి వెనువెంటనే గుర్తించింది.

భారతప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అన్నట్లుగా చైనా దురాక్రమణ కేవలం దేశ సరిహద్దులను ఉల్లంఘించడం మాత్రమే కాదు, ఇది మన దేశ స్వాతంత్ర్యం, మన ప్రజాస్వామిక విలువలు శాంతి, ప్రగతి సాధనకు కట్టుబడిఉన్న మనజాతి సిద్ధాంతాలకు, ఆదర్శాలకు ముప్పు తీసుకొని రావడానికి చైనా జరుపుతున్న దురాక్రమణ. ఇందువల్లనే ఈ దురాక్రమణను సైనిక, పౌర రంగాలు రెండింటిలో ప్రతిఘటించవలసి ఉన్నది. భారతీయులందరి కృషినీ సమీకరించవలసిఉన్నది.

ఇండియా జనాభాలో నూటికి సుమారు 82 మంది గ్రామాలలో నివసిస్తున్నారు. గ్రామప్రజల ఆర్థిక, సాంఘిక జీవనంలో పూర్తిపరిణామం తీసుకొని రావడానికి గత పది సంవత్సరాలుగా సమాజాభివృద్ధిఉద్యమంద్వారా తీవ్రకృషి జరిగి ది. ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో సమాజాభివృద్ధి శాఖ మరికొన్ని అదనపుబాధ్యతలుస్వీకరించవలసివచ్చింది

కె. ఎన్. సల్జాన్

చైనా దురాక్రమణ జరపడంతో యావద్భారత జాతి ఒక్కసారి మేల్కొన్నది. దేశంఅంతటా ప్రతిఘటనోత్సాహం పెల్లుబికింది. ఇప్పుడు ఈ జాగృత్యుత్సాహాలను సమీకరించి రక్షణవ్యవస్థకి మరొకవంక మన దీర్ఘకాలిక లక్ష్యమైన ఆర్థికాభివృద్ధి సాధనకూ ఉపయుక్తం అయ్యేలా చూడవలసిఉన్నది.

ఇందుకే గ్రామ వలంటీర్ దళము ఏర్పాటుచేయడం జరిగింది.

గ్రామ వలంటీర్ దళముయొక్క లక్ష్యాలు మూడు. వ్యవసాయోత్పత్తిని పెంపొందింప చెయ్యడం, గ్రామ రక్షణ, ప్రజలందరికీ వివిధ విషయాలు తెలియచేయడం. ఈ లక్ష్యాలతో ఈ పథకం ఈ సంవత్సరం జనవరి 26 వ తేదీన ప్రారంభించబడింది. ఈ పథకానికి ప్రారంభోత్సవం జరుపుతూ మన ప్రధాని రేడియో సంభాషణలో ఇలా అన్నారు.

"మన గ్రామాలూ, గ్రామ ప్రాంతాలలో నివసిస్తున్న అశేష ప్రజానీకము ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో నిర్వహించవలసిఉన్న బాధ్యత లేమిటి? సైన్యం, ఇతర రక్షణ దళాలతోసహా మొత్తం మన జాతిని గ్రామాలే పోషిస్తున్నాయి. మన జాతికి పుష్టిని స్తున్నది గ్రామాలే. ధైర్యసాహసాలుగల సైనికులను అందించేది మన గ్రామాలే. అందువల్ల బృహత్తరమైన రక్షణ కృషికి భారతదేశంలోని గ్రామాలు సమాయత్తం కావాలి."

అందుకే ఇప్పుడు మనం ప్రతిగ్రామంలోనూ గ్రామ వలంటీర్ దళం ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకొన్నాం. భారతదేశంలోని 5నర లక్షలగ్రామాలలోఉన్న శరీరదార్ఢ్యం కల ప్రతి వ్యక్తీ కూడా తన గ్రామానికీ, మాతృభూమికీ సేవచేయడానికి గాను ఈ దళంలో చేరాలి.

ఈ ఉద్యమం త్వరలోనే మంచి వ్యాప్తిలోకి వచ్చింది. లక్షలాది ప్రజలు గ్రామ వలంటీర్ దళాలలో చేరారని దేశం నలుమూలల నుంచి నిర్విరామముగా వార్తలు అందుతున్నాయి. తాజావార్త నుబట్టి బీహార్ లో దాదాపు 30,75,000 మంది గ్రామ వలంటీర్ దళంలో చేరారనీ, కేరళలో ఉన్న 922 పంచాయతీలూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందనీ ఆ రాష్ట్రములో ఒక వెయ్యిమంది మహిళలతో సహా 1,47,000 మందికి పైచిలుకుగా గ్రామ వలంటీర్ దళంలో చేరారనీ తెలుస్తున్నది.

మద్రాసు రాష్ట్రంలో ఈ దళంలో 11,25,000 మంది చేరారు. వీరిలో సుమారు 42000 మంది మహిళలు. దేశరక్షణకై కంకణధారులైన మహిళల ఉత్సాహాన్ని పురస్కరించుకొని మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం మహిళా వలంటీర్ల కొరకు ప్రత్యేకంగా తీవ్ర శిక్షణ కార్యక్రమం ప్రారంభించింది.

ఆంధ్రప్రదేశ్ లో గ్రామ వలంటీర్ దళాలలో 2,68,000 మందీ, మహారాష్ట్రలో 2,20,000 మంది సభ్యులుగా చేరారు.

భారతదేశంలో ఇప్పుడు గ్రామ వలంటీర్ దళాలలో శిక్షణపూర్తిఅయిన వారై తేనేమి ఇంకా శిక్షణ పొందుతున్న వారైతేనేమి మొత్తం 97 లక్షలకుపైగా సభ్యులుగా ఉన్నారు.

వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యం

ప్రస్తుత అత్యవసరపరిస్థితి దృష్ట్యా వ్యవసాయాభివృద్ధికి ప్రత్యేకప్రాధాన్యముకల్పించబడింది. గ్రామసేవకులు వ్యవసాయం అందుకుసంబంధించినపశుపోషణ, చిత్తడినేలలో నీటిపారుదల పనులు, భూసార సంరక్షణ, వ్యవసాయ రంగానికి సంబంధించినంతవరకు సహకార ఉద్యమం తాలూకు పనులతోమాత్రమే సంబంధంపెట్టుకొనేలా చూడవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగిందని కేంద్ర సమాజాభివృద్ధి శాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే పార్లమెంటులో తెలియచేశారు.

వ్యవసాయ కృషిని తీవ్రతరము చెయ్యడానికీ, వ్యవసాయోత్పత్తిని పెంపొందింప చెయ్యడానికీగాను గత సంవత్సరం అక్టోబరులో లేదా అటుతర్వాత ప్రారంభించబడిన ప్రతి 1 వ దళ బ్లాకుకూ అదనముగా ఒక లక్ష రూపాయలు కేటాయించారు. వివిధ కార్యాలయాలు నిర్వహణ, భవనాల నిర్మాణాలలో పొదుపుచేసి ఇందునిమిత్తము ధనం సేకరించవలసివచ్చింది.

రక్షణ శ్రామిక బ్యాంకులు

ప్రజా సమీకరణ పథకంలో ఒక భాగముగా ప్రతి పంచాయితీకూడా గ్రామస్థుల శ్రమదానం లేదా దానికి బదులుగా వారి అర్థదానం ప్రాతిపదికపై రక్షణ శ్రామికబ్యాంకు ఏర్పాటు చెయ్యవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఈ బ్యాంకు వనరులను ప్రధానముగా ఉత్పత్తి కార్యక్రమాలకు, లాభదాయకమైన సమాజాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించవలసి ఉన్నది.

అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రపాలిత ప్రాంతాలలోనూ ఈ రక్షణ శ్రామిక బ్యాంకులకు అన్నింటికీ కలిపి సుమారు 184 లక్షల మనిషి-రోజులు విరాళముగా లభించినట్లు అంచనా. ఈ విరాళాల విలువ ధనరూపేణా లెక్కకడితే రు.2కోట్లకు పైచిలుకుగా ఉన్నది.

ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే ఈ బ్యాంకులకు 27,48,000 మనిషి రోజులు విరాళముగా లభించాయి. బీహార్ నుంచి 8,00,000 మనిషి-రోజులు అందాయి. కేరళలో ఈ బ్యాంకులకు 74,470 మనిషి రోజులు విరాళముగా లభించాయి. ఇదిగాక శ్రమదానానికి బదులుగాచేసిన అర్థదానము రూపేణా రు.23,000ల వరకూ వసూలయింది.

దేశంలో మారిన పరిస్థితులనుదృష్ట్యా భారతప్రభుత్వం 1963-64లో సమాజాభివృద్ధి ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ శాఖ, స్థానికఅభివృద్ధిపనులు, సహకారాలకు గాను రూ. 582 లక్షలు ఖర్చు చెయ్యడానికి ఉద్దేశిస్తున్నది.

ఈ విధంగా భారతజాతి ద్విరాత్మక బాధ్యతను స్వీకరించింది. రక్షణ. అభివృద్ధి-రెంటినీ ఏకకాలములో నిర్వహించడానికి పూనుకొన్నది. ఫలితముగా సమాజాభివృద్ధి కార్యక్రమము పూర్వాధికంగా శీఘ్రముగా కొనసాగుతుంది.

యెమెన్‌కు భారతదేశ సహాయం

ప్రెసిడెంట్ సలాల్ అభ్యర్థన

కెయిరో, జూన్ 8

యెమెన్‌కు తగురీతిని ఆర్థిక తదితర సహాయాన్ని అందజేయాల్సిందిగా యెమెన్ అధ్యక్షుడు సలాల్ భారతదేశాన్ని అభ్యర్థించినట్లు అధికారరీత్యా తెలుస్తున్నది. భారత రాయబారి అబిడ్ హుసేన్ గతరాత్రి ప్రెసిడెంటు సలాల్ తో చర్చించాడు.

రాజకీయార్థిక సాంస్కృతిక రంగాలలో భారతదేశ సహకారానికయి ప్రెసిడెంటు సలాల్ చర్చలు సాగిస్తున్నాడట.

ఒరిస్సాలో విమాన ఇంజన్‌ల ఉత్పత్తి కర్మాగారం

కోరాపుట్, జూన్ 8

కేంద్ర రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖమంత్రి శ్రీ కొత్తరఘురామయ్య డిప్యూటీమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో, రైల్వే అధికారులతో మిగ్-21 విమానిక ఇంజను కర్మాగారాన్ని నెలకొల్పే విషయమైచర్చలుజరిపారు.

కర్మాగారం స్థలాన్ని కేంద్ర మంత్రులు సందర్శించారు.

ఈ ఫ్యాక్టరీ స్థలానికి 20 మైళ్ళ దూరములో ఒక విమానాశ్రయాన్ని నిర్మించాలని సంకల్పించబడింది.

అనేకమంది సాంకేతిక నిపుణులకు శిక్షణ గరపడమేకాకుండా పదు వేల మంది ప్రజలకు ఈ మిగ్ ఫ్యాక్టరీ ఉద్యోగాలు సమకూర్చగలదని రఘురామయ్య బిలేళరులకు చెప్పారు. ఫ్యాక్టరీపని త్వరితంగా కొనసాగగలదని ఆయన అన్నారు.

"ఇంగ్లీషు" బోధనలో శిక్షణ కేంద్రం

బెంగుళూరులో త్వరలో ప్రారంభం

హైదరాబాద్, జూన్ 8

దక్షిణ ప్రాంతంకొరకు ఇంగ్లీషు బోధనలో శిక్షణయిచ్చే ఒక సంస్థ ఆగస్టు-సెప్టెంబర్ నెలలలో బెంగుళూరులో ప్రారంభించబడుతుందని రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న యిక్కడ తెలిపారు. దక్షిణ ప్రాంతీయ రాష్ట్రములో 3 వ తరగతినుంచి ఆంగ్ల భాషా బోధన ప్రారంభించాలని దక్షిణ ప్రాంతీయ మండలి తీసుకొన్న నిర్ణయానుసారం యీ సంస్థ నెలకొల్పబడిందన్నారు. ఈ సంస్థ కొరకు రూ. 54,455 లు వెచ్చించబడతాయని యీ ఖర్చును4రాష్ట్రాలు సమానముగా భరిస్తాయని ఆయన చెప్పారు.

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ తన వాటాను నిరుడు-యీ యేడు [1962-63,1963-64 లు] మంజూరు చేసిందన్నారాయన. ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయ పట్టభద్రులకు, సూళ్ళ డిప్యూటీ యిన్సుపెక్టర్లకు యీ సంస్థలో ఆంగ్ల భాషా బోధనలో నవీన పద్ధతులు గురించి తర్ఫీదు యివ్వబడుతుందని యీ తర్ఫీదు కోర్సు కాల పరిమితి 5 నెలలని విద్యా మంత్రి వివరించారు. బెంగుళూరులో ప్రారంభమయ్యే యీ సంస్థలోని కోర్సులో శిక్షణ పొందుటకై ట్రైనింగ్ స్కూళ్ళకు చెందిన 25 మంది అధ్యాపకులను డిప్యూటీ స్కూళ్ల యిన్సుపెక్టర్లను ముందు పంపటం జరుగుతుందని పై స్థాయికి చెందిన 2 వందల మంది అధికారులు కూడ శిక్షణ నిమిత్తం పంపబడతారన్నారాయన.

టాక్సీరేట్లు పెంచాలని డ్రైవర్లు, యజమానుల అభ్యర్థన

రవాణాశాఖ కమీషనర్‌కు మెమొరాండం సమర్పణ

హైదరాబాదు, జూన్ 9

టాక్సీరేట్లను 10 నయా పైసలకు పెంచాలని రాష్ట్ర మోటార్ డ్రయివర్ల యూనియన్ తరఫున ఒక రాయబార వర్గ సభ్యులు నిన్న రవాణాశాఖ కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. రాయబార వర్గంలో ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్రశాఖ పర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ జి. వెంకటస్వామి, శాసన సభ్యులు శ్రీయుతులు రషీద్, టి, అంజయ్య, యం. యం. హషీం శ్రీయుతులు టి. గోవిందసింగ్, కృష్ణ ప్రభృతులు కలరు.

పెట్రోల్ ధరలు మోటార్ విడిభాగాలు పెట్రల్ ధరలు బాగా పెరిగినందువల్ల టాక్సీల వ్యాపారం పూర్తిగా పడిపోయిందని టాక్సీల యజమానులు, డ్రయివర్లు, తమ వృత్తులను యథాతథంగా సాగించుకొనుటకు వీలుగా టాక్సీలరేట్లు పెంచవలసిన అవసరమున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూఈరాయబారవర్గసభ్యులు రవాణాశాఖ కమీషనర్‌కు తెలుపుతూ ఒక మెమొరాండాన్ని అందచేశారు.

భారత-చైనా సమస్య: ప్రశ్నోత్తరాలు-5

ఎర్రచైనా ప్రతిపాదనలో మడతపేచీ

1962 అక్టోబర్ 24 న చైనా చేసిన త్రిసూత్ర ప్రతిపాదనను భారతదేశం ఎందుకు నిరాకరించింది?

చూడటానికి ఎక్కువ ఉదారమైనదిగా కనిపించే చైనా ప్రతిపాదన ప్రకారం వారు 1959 నవంబర్ 7 కు ముందున్న స్థానాలకు ఉపసంహరించుకోవలసి వుండగా సరిహద్దులలో 1962 సెప్టెంబరు 8 కి ముందున్న పరిస్థితి పునరుద్ధరించబడాలని భారతదేశం ఎందుకు పట్టుపట్టుతున్నది? ఈ ప్రతిపాదనలో "మడతపేచీ" ఏమైనా వుందా?

సమాధాన: 1962 అక్టోబర్ 24 న చైనా చేసిన ప్రతిపాదనను సమ్మతించటం అంటే సరిహద్దులలో ఈ క్రిందివానిని ఆమోదించటం అవుతుంది.

1. పశ్చిమ విభాగంలో 14,000 చ. మైళ్లు చైనా ఆక్రమించిన భూభాగాన్ని గురించి భారతదేశం కాదంటానికి వీలుండదు.

2. మధ్య విభాగంలో చైనావారు యదార్థంగా ఆక్రమించుకున్న ప్రాంతాన్ని వారికి దత్తం చేయటం అవుతుంది.

3. మెక్‌మోహన్ అంటే ఏమిటో చైనా చిత్తం వచ్చినట్లు ఏది చెప్పినా దానికి ఒప్పుకొని లోగడ సరిహద్దు అని అంగీకరించబడిన ఉన్నత హిమాలయ శిఖర శ్రేణిని యిప్పుడు కాదు అనుకోవాలన్నమాట. అంతేగాక భారతదేశంలో ప్రవేశానికి కీలకాలవంటిపైన పర్వత కనుమలను చైనా వారి చేతికి వదిలిపెట్టాలన్నమాట.

చైనా చెప్పే "1959 నవంబరు 7 నాటికి యదార్థంగా అధీనంలో వున్న ప్రాంతాల సరిహద్దు రేఖ"ను గురించి ఒక ప్రాథమిక విషయాన్ని తరచు మరచిపోవటం అవుతున్నది.

అదేమంటే, అది స్పష్టమైన సరిహద్దు రేఖ కానేకాదు. దాన్ని యిదమిద్ధంగా ఎన్నడూ నిర్ణయించటం జరగలేదు. మన భూభాగంలో చొచ్చుకువచ్చే చైనా సైనికుల రాకపోకలనుబట్టి ముందు ముందుకు జరుగుతూ వస్తున్న వంకరటింకర రేఖ అది.

భారతదేశంపై తాను పెద్దపెట్టున దాడి జరపటం మూలంగాను ఆ తర్వాత తను తనకు, సమకూడిన భూభాగాలను దిట్టపరుచుకోటమే చైనా ప్రధాన లక్ష్యం.

చైనా ప్రతిపాదనలలో వున్న పెద్ద "మడత పేచీ" యిది.

1962 సెప్టెంబరు 8 కి ముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని ఇండియా పట్టుపట్టుతున్నదంటే, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ మాటలలో చెప్పాలంటే, అది "ఒక సూత్రంపై ఆధారపడి వుంది. అంటే 1962 సెప్టెంబరు 8 తర్వాత దురాక్రమణ జరిపి ఆక్రమించుకున్న ప్రాంతాలను ఖాళీ చేయాలి".

దురాక్రమణ ఫలితంగా పొందినలాభాలను దురాక్రమణదారుడు నిలుపుకో వీలులేదు.

ఇండియా సూచనలు

ప్రశ్న: ఇండియా, చైనాలమధ్య చర్చలు జరగడానికై భారతదేశం నిర్దిష్టంగా ఏవైన సూచనలు చేసిందా?

సమాధాన: తాను చేసిన తప్పును సరిచేసుకోటానికి చైనా ప్రభుత్వం తీసుకోవలసిన కనీసపు చర్యలను గురించి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తన 1962 నవంబరు 14 లేఖలో తెలిపారు.

తూర్పు విభాగంలో చైనా 1959 నవంబరు 7 నాటి తన స్థానాలకు సైన్యాలను ఉపసంహరించుకోవాలి.

అంటే, హిమాలయా నది ఉత్పత్తి స్థాన ప్రదేశం వెంటనున్న సరిహద్దుకు-ఈ సరిహద్దును చైనా మొదటిసారి 1962 సెప్టెంబరు 8 న దాటింది-ఆవలి ప్రక్కకు చైనా తన సైన్యాలను ఉపసంహరించుకోవాలన్న మాట.

మధ్య విభాగంలో వారు నది ఉత్పత్తి స్థాన ప్రదేశంలోని ఉన్నత శిఖర శ్రేణికి ఉత్తరంగా వెళ్లాలి.

పశ్చిమ విభాగంలో చైనా సైన్యాలు 1959 నవంబరు 7 కు వారి అధీనంలోవున్న స్థానాలకు తిరిగి వెళ్లాలి.

అనగా వారి సాంగూర్ సైనిక స్థానం, ఖుర్నాక్‌కోట, కాంగ్కాలా, అక్సాయ్‌చిన్ ప్రధాన రస్తాని కలుపే రేఖ మొట్ట వారు వుండాలి.

భారత సైనికులు, మూడు విభాగాలలోను, 1962 సెప్టెంబరు 8 కి ముందు వారు ఆక్రమించిన స్థానాలకు తిరిగి వెళ్ళాలి.

హేగ్ కోర్టు నిర్ణయానికి అప్పగింత

ప్రశ్న: చైనా-భారతదేశ సరిహద్దు వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి సమర్పించడానికి [illegible] పరిష్కరించాలని భారతదేశం చేసిన సూచనను చైనా ఎంతవరకు సుముఖం చూపింది?

సమాధాన: చైనా తన దురాక్రమణను ఉపసంహరించుకున్నట్లయితే హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానంవంటి అంతర్జాతీయ సంస్థకు సరిహద్దు సమస్యను సమర్పించటానికి తాను సిద్ధంగా వున్నట్లు 1962 డిసెంబరు 10 న లోకసభలో శ్రీ నెహ్రూ చెప్పారు.

మొదటిసారి చైనా ఈ సూచనను గురించి 1963 ఏప్రిల్ 20 న ముచ్చటించింది.

ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు శ్రీ చౌఎన్‌లయ్ వ్రాసిన లేఖలో యిలా వుంది:

"చైనా-భారతదేశ సరిహద్దు వివాదాన్ని అంతర్జాతీయ సంస్థ మధ్యవర్తిత్వానికి పంపటానికి చైనా ప్రభుత్వం ఎన్నడూ ఒప్పుకోలేదు. అలా చేయటానికి అది ఎప్పుడూ సమ్మతించదు గూడాను".

హేగ్ కోర్టుకు తీర్పు చెప్పే అధికార ముందా?

ప్రశ్న: ఐక్యరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం లేనప్పుడు చైనా భారతదేశం వివాదంమీద తీర్పు చెప్పటానికి ప్రపంచ న్యాయ స్థానానికి అధికారం వుందా? ప్రపంచ న్యాయ స్థానం యిదివరకు ఏ రెండు దేశాల మధ్యనైనా వివాదాన్ని తీర్చిందా?

సమాధానం: హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయ స్థానపు శాసనంపై సంతకాలు చేయని దేశాలుగూడా తమకు సంబంధించిన ఒక తగాదానుగానీ, అన్ని తగాదాలనుగానీ, లేదా కొన్ని తరహాల తగాదాలనుగానీ ఆ న్యాయస్థానం తీర్పునకు సమర్పించుకోవచ్చని 1946 లో ఐక్యరాజ్య సమితి తాలూకు భద్రతా మండలి ఒక తీర్మానం చేసింది.

చైనా కోరినట్లయితే ఈ తీర్మానం క్రింద చైనా-భారతదేశ వివాదాన్ని ప్రపంచ న్యాయ స్థానం తీర్చేట్లు చేయవచ్చు.

ఇటీవల 1962 జూన్‌లో ప్రపంచ న్యాయ స్థానం కాంబోడియా, థాయ్‌లాండు దేశాలమధ్యన సరిహద్దు వివాదాన్ని తీర్చింది.

చైనా-భారతదేశపు సరిహద్దు వివాదం విషయంలో ఈ కేసుకు ప్రత్యేక ప్రాముఖ్యముంది.

ఎందుకంటే కంబోడియా-థాయ్‌లాండు వివాదంలోని ప్రాతిపదిక లక్షణాలు దాదాపు చైనా-భారత వివాదం విషయంలో విచారించవలసిన విషయాలవంటివేను.

చైనా-భారతదేశ సరిహద్దు సమస్యలోవలెనే ఈ వివాదం గూడా ఒడంబడికద్వారా గుర్తించబడ్డ ప్రకృతి సిద్ధంగా నిర్ణయమైన సరిహద్దులు క్రమమైనవా, కావా అన్న విషయం విచారించవలసి వచ్చింది.

అంతేగాక యిదిగూడా రెండు ఆసియా రాజ్యాలకు సంబంధించిన వివాదం. ఈ రాజ్యాలలో ఒకదానికి యింతకుముందు పాలించిన బరోపా రాజ్యంనుంచి హక్కులు, బాధ్యతలు సక్రమించాయి.

న్యాయ శాస్త్రంలోని "ఎస్టాపుల్" సిద్ధాంతం గూడా దీనికి వర్తిస్తుంది.

కారణం వివాదగ్రస్తులలో ఒకరు తన మాటలు లేదా ప్రవర్తనలో అతనే ఆ తర్వాత కాదంటున్న పరిస్థితిని, సమ్మతించారా లేదా అన్న విషయాన్ని న్యాయ స్థానం విచారించవలసి వచ్చింది.

రాష్ట్రపతి సందర్శించేఅమెరికన్ నగరాలు

అంతర్జాతీయ నగరంగా విరాజిల్లుతున్న న్యూయార్క్

ఎనభై లక్షలకు పైగా జనాభా, ఆకాశాన్నంటే ఆఫీసు భవనాలు, నివాస గృహాలు, థియేటర్లు. మ్యూజియములు, డిపార్టుమెంటు స్టోర్లు, అంగళ్లు, గల న్యూయార్కు మహానగరం భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు నేడే ఘన స్వాగతమివ్వనున్నది.

అమెరికా ఈశాన్య రాష్ట్రం న్యూయార్కులో అట్లాంటిక్ కోస్తాలో ఉన్న ఈ నగరం అమెరికాలో కెల్లా పెద్ద రేవుస్థలం, ఈ నగరానికి గల రాకపోకల సౌకర్యాల కారణముగా రేవుస్థలం, ఈ నగరానికి గల రాకపోకల సౌకర్యాల కారణముగా ప్రపంచంలో అన్ని ప్రాంతాలనుంచి వలసదారులను ఈనగరం ఆకర్షిస్తుంది తత్కారణముగా నానా జాతీయులతో నిండి ఉంటుంది. ఈ నగర జనాభాలో 20 లక్షల మందికి పైగా ప్రజలు విదేశాలలో జన్మించినవారే.

అమెరికాలో కెల్లా పెద్ద నగరమైన న్యూయార్కు అయిదుప్రాంతాలుగా విభజించబడింది. అన్నిటికంటే చిన్న ప్రాంతం మన్‌హాటన్ ద్వీపం. ఈ ద్వీపం మీద అసలు నగరం ఉన్నది.

ఈ నగర నిర్మాణాన్ని బట్టే ఇది దేశంలో కెల్లా పెద్ద రేవుస్థలముగా దేశాభివృద్ధిలో ముఖ్య భూమిక నిర్వహించింది. రైలు, విమాన మార్గాలు లేక దీని చుట్టూ ఉన్న జలమార్గాలు, దేశంలో ఇతర చోట్లకు ప్రయాణాలకు రవాణాలకు ఉపకరించినవి.

పంధొమ్మిదవ శతాబ్దంలో రైలు మార్గాలు అభివృద్ధి అయిన తరువాత కూడా నగరంలో పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందినవి. రైళ్ళ ద్వారా నగరానికి ముడిసరుకు రవాణా అవుతుంటే, పరిశ్రమలలో తయారైన వస్తువులు, రైళ్ళ ద్వారానే ఇతర ప్రాంతాలకు చేరుతున్నవి.

ఇట్టి విస్తరణ ద్వారా ఇతర రాష్ట్రాలనుంచి వచ్చే అమెరికనులు, పరోటా విదేశాలనుంచి విపరీత విపరీతముగా వచ్చే వలసదారులు, వేలాది మందికి పనులు దొరుకుతున్నవి.

నేడు న్యూయార్కు నగరం దేశ ఆర్థిక కార్యకలాపాలకు, టోకు చిల్లర వ్యాపారాలకు కేంద్రంగా ఉన్నది. గనులు, వ్యవసాయంలో తప్ప తతిమ్మా అన్ని వ్యాపారాలలోనూ ఈ నగరం ప్రథమ శ్రేణిలో ఉన్నది.

60 లక్షల సర్క్యులేషను గల 14 దినపత్రికలు

న్యూయార్కునగరంలో 14 ఇంగ్లీషు దినపత్రికలు ఉన్నవి. వీటి సర్క్యులేషన్ 60 లక్షల దాకా ఉంటుంది. 17 రేడియో స్టేషనులు ఆరు టెలివిజన్ కేంద్రాలు ఉన్నవి,

న్యూయార్కు నగరంలో పదుచేల సొంత కార్లు ఉన్నవి. వీటిలో ఏటా సుమారు 200 కోట్ల మంది ప్రయాణము చేస్తుంటారు. 246 మైళ్ళమేరకు ఇవి ప్రయాణం చేస్తుంటవి. ఇవిగాక 2000 బస్సులు, సుమారు 12,000 టాక్సీకార్లు ఉన్నవి. ఇంకా రైళ్లలో ప్రయివేటు కార్లలో రోజూ వేల మంది శివార్ల నుంచి నగరానికి వస్తూ పోతూంటారు.

న్యూయార్కు హార్బరులో నూరు నౌకలు ఉండటానికి బెర్తులు ఉన్నవి-సంవత్సరానికి 100 మైళ్లకు (కంటె నీలు) చెందిన 10,000 నౌకలు ఈ రేవుకు వచ్చిపోతుంటవి.

దీని గొప్ప ప్రమాణం దృష్ట్యా కూడా వాణిజ్య సరకుల రవాణాలో ప్రపంచంలో దీనికి ప్రథమ స్థానం లభించింది, ఈ రేవునుంచి ఏటా సుమారు 15 కోట్ల 20 లక్షల టన్నుల సరుకు రవాణా అవుతూ ఉంటుంది.

ప్రపంచ ప్రఖ్యాత మెట్రోపాలిటన్ ఆపెరా కంపెనీ న్యూయార్కులోనే ఉన్నది.

దేశంలో ప్రసిద్ధి గాంచిన సింఫనీ ఆర్కెస్ట్రాలలో ఒకటైన న్యూయార్కు ఫిల్ హార్మోనికు కూడా ఈ నగరం లోనిదే.

రంగస్థలానికి పుట్టినిల్లు

అమెరికన్ రంగస్థలానికి న్యూయార్కు కేంద్రం వలెది. ఏటా నూటికి పైగా కొత్తనాటకాలుతయారవుతూ ఉంటవి.

ఇంకా ఈ నగరంలో అనేక వందల సినిమా థియేటర్లు, ఇరవైకి పైగా సంగీత కచేరీ మందిరాలు ఉన్నవి.

సుప్రసిద్ధమైన కొలంబియా యూనివర్సిటీ సోర్డన్ యూనివర్సిటీ సిటీ కాలేజీ, కూపర్ యూనియన్, తదితర విద్యా సంస్థలకు న్యూయార్కు పుట్టినిల్లు

దేశంలో ప్రచురించబడే వార్తా పత్రికలలో 20 శాతం, పుస్తకాలలో 70 శాతం న్యూయార్కులో ప్రచురించబడుతున్నవి.

న్యూయార్కు నగరం వస్తు ప్రదర్శనశాలల కేంద్రం. మెట్రోపాలిటన్ ఆర్టు మ్యూజియం, మాడరన్ ఆర్టుమ్యూజియంఅమెరికన్ నేచురల్ హిస్టరీ మ్యూజియం; ఇంకా అనేక చిన్నచిన్న మ్యూజియాలు, ఆర్టు గ్యాలరీలు. ఈ నగరంలో ఉన్నవి:

వేలాది చర్చీలు

న్యూయార్కు నగరంలో మరొక ముఖ్య విశేషం అనేక చర్చీలు. ఈ నగరంలో 1589 ప్రొటెస్టెంటుచర్చీలు 462 రోమన్ కాథలిక్ చర్చీలు. 51 ఈస్ట్రన్ ఆర్థడాక్సు చర్చీలు. 1240 యూదు ప్రార్థనా మందిరాలు,ఉన్నవి ఇదంతా అమెరికన్ సంప్రదాయానికి అంటే అరాధనా స్వేచ్ఛకు స్పష్టమైన నిదర్శనం,

న్యూయార్కునగరం చూపరులకు నిజమైన అంతర్జాతీయ నగరం వలె ఉంటుంది. ఐక్యరాజ్య సమితికి పుట్టినిల్లుగా ఈ నగరం అన్ని దేశాల ప్రజల సంప్రదాయాలకు ప్రతిరూపముగా ఉంటూ దేశంలో గొప్ప కాస్మొపాలిటన్ నగరంగా విరాజిలుతున్నది.

లేఖలు

ప్రజాస్వామ్యంలో అకౌంటెంట్ జనరల్ పాత్ర

ఆర్యా!

కేంద్ర ప్రభుత్వము వికేంద్రీకరణము అమలుపర్చుటలో ఉద్దేశం యెక్కువ అధికారాలు పంచాయతీలకు అప్పగించి ప్రజాపాలనలోజాప్యం తొలగించడం, ప్రజల కష్టాలను సానుభూతితో సత్వరంపరిష్కారంచేసి, వారి సౌఖ్యాన్ని హెచ్చు చేయడమే.

స్వాతంత్ర్యం వచ్చినతర్వాత అనేక వ్యవస్థలలో మార్పు వచ్చినది. కాని అకౌంటెంట్ జనరల్ దృక్పథంలో మాత్రము యేమార్పు గోచరింపదు. జిల్లాపాలనలోని అధికారదర్పణమే గోచరిస్తుంది. అకౌంటెంట్ జనరల్ ప్రధానపాత్ర పరిపాలనను పటిష్ఠంచేసి కార్యాలయముల నిర్వహణకు సానుభూతి, సహకారములు ప్రదర్శించడం.

ఆంధ్ర ప్రదేశ్ లో అకౌంటెంట్ జనరల్ కొన్ని శాఖల ఆర్థిక బిల్లులను "ప్రీ ఆడిట్" చేసే పద్ధతి ఉంది. ఈ కార్యాలయములోపరిపాటియేమనగా నెలాఖరువరకు బిల్లులు తమవద్ద ఉంచుకొని ఆఖరున పనో అభ్యంతరాలు చూపుతూ "తగ్గింపు స్లిప్పులు"పంపుట ద్వారా తమ కర్తవ్యం పూర్తి అయిందనుకుంటారు. కాని యిదినిర్మాణాత్మక విధానము కాదు.

సాధారణముగ ఎ. జి. చూపే అభ్యంతరాలు, యేదోఒక ఆర్థరుపతి లేదని, "క్లెయిం హెడ్ "లుచూపలేదని అంకెలు దిద్దబడినచోట్ల ఆఫీసరు సంతకం లేదనీ, తనకు అర్థం కాని చోట్ల "క్లారిఫికేషన్" అడుగుచూ క్లెయింలో మొత్తాన్నితగ్గిస్తూ ఉద్యోగులచికాకుకు కారణమగుచున్నది.

వేరే సంబంధమైన బిల్లులలోయేవో అభ్యంతరాలు చూపిన సమంజసంగా ఉండునేమో కాని ఉద్యోగస్థుల నెల వేతనముల బిల్లులలో ప్రతిబంధకము కలిగించుట యుక్తముకాదు. అభ్యంతరములున్న తర్వాత నెల వేతనము క్లెయింలో చూపుమనుట సరియయిన పద్ధతి కాగలదు.

లేకున్న "డిస్ ఎలవ్ మెమొ" సకాలమున పంపిన నెల వేతనము సకాలములో తీసికొనుటకాటంకము ఐండదు.

బిల్లులు ఆమోదింపబడాలంటే ప్రధానముగా ఏఅంశాలుపాటించాలో అకౌంటెంట్ జనరల్ అన్ని కార్యాలయములకు ముందుగ సూచిస్తే బాగుంటుంది. ఆడిట్‌లో ఉన్నతయోగ్యతలు అనుభవములుకలిగి విస్తారమైనసిబ్బంది సౌకర్యాలు కలిగిన అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో ప్రభుత్వపు అన్ని సర్క్యులర్లు దొరకును.

కాని సాధారణ కార్యాలయములో అర్హతకలిగిన అకౌంటెంట్ ఉండడు. అన్ని సర్క్యులర్లు ఉండవని ఎ. జి. గుర్తించ

వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, జూన్ 8
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో (గాములు)	
పాలకులు బియ్యం	58-00 59-00
గుజ్జులు	61-00 62-00
నెం 19 నెంబర్లు	52-00 58-00
దొడ్డు బియ్యం	49-00 51-50
జనంగి	52-00 53-00
నానకరాంలు	56-00 60-00
ఉంగారు తీగెలు	64-00 66-00
గొట్టె బియ్యం	45-00 49-00
24 నెంబర్లు	62-00 68-00
ఎస్. కె. కె. బియ్యం	62-00 67-00
కొత్తసాంబర్లు	65-00 78-00
పాత సాంబర్లు	68-00 78-00
కుసుమ బియ్యం	60-00 61-00
చృజొన్నలు	33-00 35-00
దెట్టిజొన్నలు	29-00 35-00
తెల్లజొన్నలు	42-00 47-00
వసువు	145-00 146-00
కందులుపెద్దవి	64-00 68-00
కందులుచిన్నవి	58-00 60-50
మనుములు	70-00 75-00
సెనగలు	45-50 46-25
పెసలు	44-00 47-00
ఉలవలు	30-00 30-50
బెల్లం	85-00 95-00
మిరపకాయలు	220-00 290-00
చింతపండు	45-00 75-00
వుల్లిగడ్డ	24-50 27-00
యెల్లిగడ్డ	80-00 88-00
తెల్ల నువ్వులు	100-00 105-00
ఆముదాలు	55-00 56-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	46-00 48-50
జలాతిపల్కు పెద్దది	110-00 112-00
జలాతిపల్కు సం॥కి	70-00 80-00
బన్సిగోధుమలు	60-00 70-00
కర్‌బతిగోధుమలు	52-00 57-00
కందిపప్పు పెద్దది	84-00 88-00
కందిపప్పు చిన్నది	80-00 82-00
సెనగపప్పు	55-00 57-00
మినుపపప్పు	100-00 102-00
పెసరపప్పు	66-00 68-00
పల్కునూనె 10కిలో	17-50 17-75
కల్నిపిండి	25-00 25-50
అనుములు ప్రతి గింజలు	36-00 38-00

పిప్ చల్లి
అవి ఎట్లు
చస్తయో చూడండి
బాంబే కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్.

విద్యాశాఖ ప్రకటన

1963-65 సంవత్సర కాలంలో హైదరాబాద్, సోమాజిగూడ ప్రభుత్వ ప్రీ బేసిక్ ట్రయినింగ్ పాఠశాలలో సీనియర్ గ్రేడ్ ప్రీ బేసిక్ శిక్షణకోర్సు మొదటి సంవత్సరములో ప్రవేశములకు అభ్యర్థినిలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుదార్లు దిగువ సుదాహరించిన షరతుల పూర్తిచేసి, ఆమోదించవలెను.

1. అభ్యర్థినిలు 16 మరియు 25 సం॥ మధ్య వయస్సు కలిగి వుండవలెను.
2. పాఠశాల విద్యపూర్తి చేసుకొనియుండి విద్యాశాఖలో ఉపాధ్యాయినులుగావనిచేయనట్టి, అవివాహితులైన మహిళలు మాత్రమే అర్హులు.
3. అభ్యర్థినిలు హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసయి వుండవలెను.
4. అభ్యర్థినులకు నెలకు రు. 35/- స్టయిఫండ్ యివ్వబడును మరియు హాస్టల్ నివాసం తప్పనిసరి.
5. ఈ కోర్సులో ఉర్దు, తెలుగు మీడియంలలో 2 సెక్షనులు గలవు. ప్రతిదానిలో మొత్తం సంఖ్య 20.
6. ఎన్నికయినవారు స్కూల్లో ప్రవేశించుటకుముందు నిబంధనల ప్రకారం అగ్రిమెంటు, సెక్యూరిటీ బాండ్లు వ్రాసి యివ్వవలెను.
7. దరఖాస్తులు పంపుటకు ఆఖరి తేది: 18-6-1963.
8. నిర్ణీత తేదీలోపు వచ్చిన దరఖాస్తుల అభ్యర్థినులందరికి హైదరాబాద్, బషీర్‌బాగ్‌లోని ప్రభుశిక్షణ కళాశాలలో 22-6-1963 ఉ॥ 11-30 గం. కు ఇంటర్‌వ్యూగలదు. అభ్యర్థినిలు ఇంటర్‌వ్యూకు వచ్చేటప్పుడు తమవెంట ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని రావలెను.
9. నిర్ణీత ఫారములు లభించవు, దిగువ సుదాహరించిన అంశముల ప్రకారం సమాచారమునిస్తూ దరఖాస్తులు అందజేయవలెను.
(ఎ) తండ్రిపేరుతో అభ్యర్థిని పేరు: (బి) విద్యాయోగ్యతలు
(సి) పుట్టిన తేది: 1-6-1963 కు వయస్సు.
(డి) ఏ భాషలో అభ్యర్థిని శిక్షణ పొందదలచినది (తెలుగు లేక ఉర్దు)
(ఇ) కులము (ఎఫ్) పోస్టల్ అడ్రసు.

నోట్:- దరఖాస్తులు, హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ప్రభుత్వ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ అడ్రసుకు అందజేయవలెను.

ప్రిన్సిపాల్.

రాష్ట్రపతి రాధాకృష్ణన్:

విశ్వశాంతికి ప్రజాస్వామ్య కమ్యూనిస్టు ప్రపంచాలమధ్య అంగీకారం తప్పదు

వాషింగ్టన్, జూన్ 9

ప్రపంచ శాంతికోసం ప్రజాస్వామ్య ప్రపంచానికీ, కమ్యూనిస్టు ప్రపంచానికీ మధ్య అంగీకార కుదురగలదన్న తమ విశ్వాసాన్ని రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇక్కడ వెలిబుచ్చారు.

అట్లా అంగీకారానికి రాకతప్పదు. ఎదురుకొంటే ప్రపంచ మనుగడకు అవకాశము కల్గించటమూ ప్రజలలో ఆశాభావం కల్గించటమూ మన ధర్మం అన్నారాయన.

ఆదివారము నాడు అమెరికాఅంతటికీ ప్రసారమైన ఒక జాతీయ టెలివిజన్ కార్యక్రమములో రాష్ట్రపతి ఈ అభిప్రాయాలు వెల్లడించారు.

అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ విలేఖరి జాన్ స్కెలీలడిగిన అనేక ప్రశ్నలకు జవాబు చెబుతూ రాష్ట్రపతి భారతదేశానికి సంబంధించినంతవరకు మానవుడు స్వేచ్ఛా గౌరవాల మధ్య ఆర్థికాభివృద్ధి సాధించటానికి కమ్యూనిజంకంటె ప్రజాస్వామ్యం స్థిరమయిన దన్న దేమాదృఢాభిప్రాయంఅన్నారు.

"సమస్యలూ జవాబులూ" అన్న శీర్షిక క్రింద జరిగిన ఈ యింటర్వ్యూ వాషింగ్‌టన్‌లో ముందుగా రికార్డు చేయబడింది.

"ప్రాచ్య-పాశ్చాత్య" అన్న పదాలను భౌగోళికార్థములో కాకుండా ప్రజాస్వామ్యం- కమ్యూనిజం సిద్ధాంతాలను గురించి మాత్రమే వాడుతున్నాననిరాష్ట్రపతి స్కెలీకిచెప్పారు.

సంధాన కర్తగా ఇండియా కృషి

ఇండియా అలీన విధానము ప్రజాస్వామ్య కమ్యూనిస్టు దేశాల మధ్య సంధానకర్తగాతోడ్పడుతున్నదన్నారు డాక్టర్ రాధాకృష్ణన్.

అయితే అంతమాత్రాన ఈ రెండింటినీ ఇండియా ఒకేగాట కడుతున్నదని అర్థం కాదని ఆయన నొక్కి వక్కాణించారు.

"మేము ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా, శాంతియుత పద్ధతులకు అంకితమయినాము" అన్నారు రాష్ట్రపతి.

ఇండియా ప్రజాస్వామ్యాన్ని స్వీకరించింది. ప్రజాస్వామ్యం "మానవ ఆత్మ స్వేచ్ఛను పరిరక్షిస్తుంది" అన్నారాయన.

ఏది ఏమైనా ప్రజాస్వామ్యానికే విజయం

"ఏది ఏమైనప్పటికీ ప్రజాస్వామ్య పథం సరైనది. అదే చివరికిగెలిచి తీరుతుంది; అనటంలో సందేహము లేదు" అన్నారు డాక్టర్ రాధాకృష్ణన్.

భిన్న సిద్ధాంతాలమధ్య సంఘర్షణలను శాంతియుతంగా పరిష్కరించుకోవలసిన అవసరాన్ని ఆయన స్పష్టపరుస్తూ ఇండియా తన మిలటరీ శక్తిని పెంపొందించుకోవాలను కొంటున్నదని "బలహీనముగా కనబడితే ఎదిటివారికి ఆశకల్గుతుందనీ బలముగాఉంటే అదే విరుగుడు మందు"గా ఉంటుందనీ అన్నారు.

ఇయన ఇంకా ఇట్లా చెప్పారు.

-ఇటీవల అమెరికా సోవియట్ యూనియన్ క్యూబా వివాదాన్ని పరిష్కరించుకొన్న తీరును బట్టి "ప్రపంచ ఉద్రిక్తతలు తగ్గించటానికి ఏదోఒక రకమైన అంగీకారానికిరావాలన్న కోరిక" ఉన్నట్టు వ్యక్తమయిందన్నారు.

కృశ్చేవ్‌లో గొప్ప ఆర్ద్రతా భావం

—కమ్యూనిజంలో కూడామానవ శక్తి వెలికిరావటానికి ప్రయత్నిస్తున్న దనటానికి సోవియట్ ప్రధాని కృశ్చేవులో కనపడే "గొప్పఆర్ద్రతాభావం" ఆశాజనక సూచన అన్నారు.

-అమెరికా "శాంతికోసము ఆతురతగా ఉన్నది" అని ఆయన పేర్కొన్నారు.

ఇటీవల అమెరికాలో దక్షిణాదిన జరిగిన జాతివిచక్షణ సంఘటనలవల్ల వ్యక్తిస్వేచ్ఛ గౌరవ ఉద్యమనేతగా అమెరికాకు ఉన్న పేరు బాగా దెబ్బతిన్నదంటారా అని అడగ్గా, కులం, అస్పృశ్యతవంటి సమస్యలు యిండియాకు కూడా ఉన్నవన్నారాయన.

జాతివిచక్షణ వ్యవహారాలలో "అమెరికా దోషరహితంగా ఉన్నది. మీరు అనుసరిస్తున్న మార్గం సరైనది. కృషి సక్రమంగా జరుగుతున్నది, అన్నారాయన.

నేపాలో పదిచోట్ల కేంద్రసాంఘిక సంక్షేమ మండలి కేంద్రాలు

న్యూఢిల్లీ, జూన్ 9

కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి వారు నేపాలో పది సంక్షేమ విస్తరణ పథకాలను నిర్వహించడానికి తలపెట్టారు. ఈ పథకాలకు సంబంధించి శిక్షణప్రసూతి సంక్షేమకేంద్రాలు, పాలవంటిగృహ కేంద్రాలు, కాలవాడీలు, చేతివృత్తుల తరగతులు కుట్టుపని, అల్లికపని, ఎంబ్రాయిడరీ, తివాసీనేత ఏర్పాటౌతాయి.

కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి తమ పథకాలను ఈ దిగువ కేంద్రాల్లో ఏర్పాటు చేయ తలపెట్టింది:

ఖేనూ - బోంబిలావద్ద, రేరూ - జిరోవద్ద, ఆలాంగ్ గ్రామం, బాలేక్ - పసీఘాట్ వద్ద, తెజువద్ద ఒకగ్రామం, ఖోన్సా గ్రామం, చాంగ్ లాంగ్ గ్రామం, ట్యూటింగ్, మఘుకా గ్రామాలు, డెపోరిజోవద్దఒకగ్రామం.

శ్రీమతి త్రిలోకీదేవి హఠాన్మరణం

హైదరాబాదు, జూన్ 9

ఉస్మానియా యూనివర్సిటీ జువాలజీ శాఖాధిపతి డా॥ ఎస్. ఎన్. సింగ్ సతీమణి ఉస్మానియా ఉమన్సు కాలేజి హిందీ అధ్యాపకురాలు శ్రీమతి త్రిలోకీదేవిసింగ్ గుండెపోటువల్ల గత నెల 30 న రూర్కీలో మృతిచెందినట్లు యిక్కడికి తెలియవచ్చింది. ఆమె వయస్సు 43 సంవత్సరాలు.

ఐక్యత పరస్పర గౌరవాదరాలే ఇండియాకు శ్రీరామరక్ష

అల్ప విషయాలపై కీచులాడుతూ శక్తి సామర్థ్యాలను దుర్వినియోగం చేయరాదని ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

తేజ్‌పూర్, జూన్ 9

సమైక్యత, పరస్పర గౌరవాదరాలు మాత్రమే భారతదేశాన్ని పటిష్ఠం చేయగలవు మన భూభాగంపై ఏ దేశనుండి ఎట్టి దాడి జరిగినా దేశం ప్రతిఘటించగలదు. అందుకే భాషా సమస్యల వంటి అల్పవిషయాలపై కీచులాడుతూ మన శక్తిని వృథా పోనివ్వరాదని ప్రధాన మంత్రి నెహ్రూ నిన్న ఇక్కడొక బహిరంగ సభలో చెప్పారు.

చైనా దురాక్రమణ విషయం ప్రస్తావిస్తూ, వారి ఉద్దేశ్యాలు ఏమిటో ఊహించడం కష్టమనీ, ఏ క్షణంలో చైనా వారు తిరిగి మన భూభాగంలోని ప్రవేశించ వచ్చనీ, అందుకే ఎట్టిసవాలుఅయినా ఎదుర్కోవడానికి సన్నద్ధం కావాలని ప్రధానిఅన్నారు.

ఈ ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలపైన ప్రత్యేక బాధ్యత ఉందనీ ఎందుకనగా వారి ప్రవర్తన. నైతికస్థాయిపైనే యావత్తు దేశం యొక్క నైతిక విలువల ఆధారపడి ఉంటాయని ఆయన అన్నారు.

మన భూభాగంలోనికి చైనీయులు ప్రవేశించినప్పుడు భారత ప్రజానీకం ప్రదర్శించిన సమైక్యత, ఆదురాక్రమణ కారణముగా ప్రజ్వలించిన కోపావేశాలు చైనా ఎన్నడూ ఊహించి ఉండదు అని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఇండియా ఒక పెద్ద దేశమనీ, అనేక వ్యత్యాసాలు ఉన్నప్పటికీ. ఉదాహరణకి ఆహారం, అలవాట్లు, మతం, వాతావరణం మున్నగునవి - సమైక్యత నెలకొని ఉన్నదని నెహ్రూ చెప్పారు. యీ ఐక్యతపైనే సదా ఎక్కువశ్రద్ధ కనపరచాలనీ ఆయన చెప్పారు.

భాషా వివాదాలవల్ల భారత సమైక్యతను విచ్ఛిత్తి చేయరాదని అన్నారు.

స్వాతంత్ర్యానంతరం, గత పదహారు సంవత్సరాల కాలంలో ఇండియా తగినంత అభివృద్ధి సాధించిందనీ, ఇది చైనాకు కంటగింపుగా ఉందని అన్నారు.

అందుకే చైనా మన పద్ధతిని, ప్రగతిని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించింది. ప్రజాస్వామిక దేశమైన ఇండియా వివిధదేశాలమధ్య న్యాయ సహకారం, శాంతిఉండాలన్న అభిప్రాయము కలిగిఉంది. ఈ దేశాన్ని (ఇండియా) సామ్రాజ్యవాదవ్యవస్థగానీ, పోలీస్ రాష్ట్రంగాగానీ, మార్చాలన్న ఉద్దేశ్యం మనకులేదు. ఐక్యత సహకారాలద్వారా ప్రగతి సాధించాలన్నదే మన ధ్యేయం.

అందుకొరకు మనం పరిశ్రమించాలి అని ప్రధాని అన్నారు.

స్వాతంత్ర్యానంతరం ఈ దేశములో బ్రహ్మాండమైన మార్పులు వచ్చాయి. ఈ అభ్యున్నతిని తిలకించడానికి మన మాజీ పరిపాలకులు ఇక్కడ లేరు.

తన ఆర్థికవ్యవస్థను, అభివృద్ధి చేసుకోడానికి కృషిచేసే దేశానికి అనేక సమస్యలు ఎదురవుతాయి. ఈ సమస్యలను ఎదుర్కొని, పరిష్కరించడానికి మనం సన్నద్ధులం కావాలి. అప్పుడే మనలక్ష్యాన్ని చేరుకోగలముఅన్నారు ప్రధాని.

ఐక్యత, ఆర్థిక పటిష్ఠత ముఖ్యం

దేశంయొక్క నిజమైన శక్తి సామర్థ్యాలు ఆయుధాలవల్ల రావు: కానీ ప్రజల ఐక్యత, ఆర్థిక పటిష్ఠతపైనే శక్తి సామర్థ్యాలు వెలికి రాగలవని ప్రధాని చెప్పారు.

పి.యు.సి. కోర్సులో మార్పులు

ఈ విద్యా సంవత్సరము నుంచి అమలు

హైదరాబాదు, జూన్ 9

ఈ విద్యా సంవత్సరం నుంచి పి. యు. సి. కోర్సులో కొన్నిమార్పులను ప్రవేశపెడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఒక ప్రకటన చేసింది.

ఈ మార్పులదృష్ట్యా పి.యు.సి.లో మొదటి భాష ఇంగ్లీషులో రెండు ప్రశ్నపత్రాలు 2వ భాష ప్రాచీన ఆధునిక విభాగాలలో 2 ప్రశ్నపత్రాలు వుంటాయి. పి.యు.సి. విద్యార్థులు ఆప్షనల్స్‌ను విధిగా తీసుకోవలసి వుంటుంది. వీటిలో కూడ రెండేసి ప్రశ్నపత్రాలు వుంటాయి.

నిరుడు పి.యు.సి.లో చేరిన వారు 1964 మార్చిలోగా ఉత్తీర్ణులు కాలేనివారు కొత్త పాఠ్యక్రమం ప్రకారం యీకోర్సు పరీక్షలకు హాజరు కావలసి వుంటుంది.



హైదరాబాద్-ఎ

మంగళవారం జూన్ 11

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, , 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 హిందుస్థానీ సంగీత శిక్షణ, 7-30 సుగుసంగీత్ రేబా త్రిపాఠీ, 7-35 రాగమంజరి, 8-00 ఆం-వా, 8-15 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, (విజయవాడనుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-40హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20హైదరాబాదుబి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 సుగుసంగీత్: 6-30 నగర వాణి, నగర శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కన్నడశ్రోతలకు, 7-30 హైదరాబాద్ బి వలె, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 వాద్యకదంబ, 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హాకీకథ (విజయవాడనుండి రిలే), 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి జనగణమన.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2 00 వాతావరణ సూచన. సింగరాజు సూర్యనారాయణరాజు, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య నుడిని సాహిత్య కార్యక్రమం. 7-45 హైదరాబాదు ఎ వలె, 9-15 ఢిల్లీ నుంచిరిలే, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, మృత్యుంజయస్తోత్రం, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగం కదంబ కార్యక్రమము, 7-30 గోపాలకృష్ణ: విచిత్రవీణ, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 ఎస్. కల్యాణరామన్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు నుండి రిలే) 1-00 వనితావాణి శ్రీలల కార్యక్రమము, 1-30 భారతదేశం: చైనా భూతముయావకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య నుడిని సాహిత్య కార్యక్రమం. 7-45 హైదరాబాదు ఎ వలె, 9-15 ఢిల్లీ నుంచిరిలే, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

రాష్ట్ర ఆదిమజాతి సేవక్ సంఘ కార్యవర్గం

హైదరాబాదు, జూన్ 9

రాష్ట్ర ఆదిమజాతి సేవక్ సంఘ అధ్యక్షులు శ్రీ హెచ్. సి. పాండాయం. పి. సంఘ కార్యవర్గానికి యీ క్రింది వారిని నియమించారు.

ఉపాధ్యక్షులు శ్రీ బి. రామదేవ్ ఎం. ఎల్. ఏ, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్: ఆర్. పావర్, కోశాధికారి శ్రీ ఎర్రం సత్యనారాయణ యం. యల్. సి; మరో 18 మంది కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఎన్నికయినారు.

శ్రీ ఎ. ఆర్. కృష్ణ

హైదరాబాదు, జూన్ 9

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీరాష్ట్రసంగీతనాటకఅకాడమీకార్యవర్గసభ్యులు శ్రీఎ ఆర్.కృష్ణ తమ విదేశ పర్యటన ముగించుకొని బొంబాయి నుంచి విమానములో ఈ నెల 10 న యిక్కడకు తిరిగి వస్తున్నారు.

వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 8-00 పాంచజన్యం రూపకం, 8-30 కల్పలతా - శ్రోతలు, కోరిన పాటలు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఢిల్లీ నుంచిరిలే, 9-30 భక్తఅంధ్రీశ హరికథ, వి.వి. రమణయ్య భాగవతార్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

ప్రకటన

జి. వి. గదేగారి ప్లాటు (స్థలము) మరియు అందులోవున్న మూడు చిన్న గదులు నెం. A-4-626 కాచిగూడ స్టేషన్‌గూడ్సు షెడ్ గేటు సమీపమున వున్నదానిని ఖరీదుచేయుటకై బయానా చెల్లించబడినది. దీని రిజిస్టరు త్వరగలో జరుగును. గాన దీని విషయములో ఎవరికయిన ఆక్షేపణ వున్నచో ఒక వారం రోజులలో యీ క్రింది చిరునామాకు తెలియ జేయవలయును. గడువుదాటిన తరువాత యేలాంటి ఆక్షేపణలు చెల్ల నేరవు.

ఇట్లు
ఇంద్రమ్మ
279 సి. క్లాసు సి.ఐ.బి. క్వార్టర్సు
(నెహ్రూనగర్) కాచిగూడ.

హైదరాబాదు సిటీ పబ్లిక్ కన్వేయన్సుయూనియన్ కార్యవర్గం

హైదరాబాదు, జూన్ 9

హైదరాబాదుసిటీపబ్లిక్ కన్వేయన్స్ యూనియన్ అధ్యక్షులుగా శ్రీమిర్జా జమీల్ అహ్మద్ బేగ్ నిన్న ఎన్నికయినారు. ఈ క్రింది వారు యూనియన్ కార్యవర్గానికి యెన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ యం. ఏ సత్తార్, కార్యదర్శి శ్రీ అమీనుద్దీన్.

లోకల్ సర్వీసు కంట్రాక్టు

1-7-63 నుండి 31-3-1964 వరకు నెం. 1. టి. టి. డబ్ల్యు. జేగంపేట మరియు నెం. 1. జె. టి. డబ్ల్యు. హకీంపేటకు దిగువ సుదాహరించిన సర్వీసులకు ఆమోదించబడిన కంట్రాక్టర్లనుండి భారతాభ్యర్థుని తరపున హైదరాబాద్ ఎర్‌ఫోర్స్ స్టేషన్ కమాండింగ్ ఆఫీసర్‌చే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

(ఎ) ఫ్లయిట్ కేడర్స్ వాషింగ్ సర్వీసులు.

షెడ్యూలుతోగల టెండర్ ఫారములు వ్యక్తిగతంగా కాని లేక పోస్టు ద్వారాకాని దరఖాస్తుపైన పని రోజులలో ఉ॥ 9-00 నుండి 11-00 గం॥ మధ్యన ఈ స్టేషన్ సీనియర్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయము నుండి ఉచితగా పొందవచ్చును. టెండరుదార్లు ప్రతిదానికి విడిగా నగదులో రు. 100/- డిపాజిట్ చెల్లించుట లేక ఏదయిన గుర్తించబడిన బ్యాంకునుండి కాల్‌రసీదులో డిపాజిట్ స్టేషన్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌వద్ద డిపాజిట్‌గా అందజేయుట. సి. జి. ఎ. (ఎ.ఎఫ్) లేక సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌వద్ద వున్నట్టి ఏ విధమైన పైకం కోరబడిన డిపాజిట్‌కు పరిగణించబడదు. కోరబడిన డిపాజిట్ పైకం లేకుండా పంపే టెండర్లు పరిశీలించబడవు.

కోరబడిన డిపాజిట్ పైకం రసీదు మరియు ఇన్‌కంటాక్స్ ఆఫీసు అధికారిచే సంతకం చేయబడిన ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికెట్ల జత పరచిన పూర్తి చేయబడిన టెండర్ ఫారములను సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు 19-6-1963 ఉ॥ 1-00 గం. వరకు అందజేయవలెను.

టెండర్లు 19-6-1963 ఉ॥ 10-00 గం. హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడి పేర్కొనబడినరేట్లు చదవి వినిపించబడును.

ఏ కారణములు చూపకుండా తక్కువ లేక ఏ టెండరయిన అంగీకరించుట లేక నిరాకరించుటకు హైనావియల్ అథారిటీ కాంపిటెంట్ వారు ఆమోదించరు.

సున్నితముగాను, నిరవధికంగాను వ్రాయుటకు
క్రెస్ట్ పెన్స్ (రిజిస్టర్డు)
నమ్మకంగా, మన్నిక అయినవి
సోల్ ఏజంట్లు:
క్రెస్ట్ పెన్ కంపెని
15-6-567, సిద్దంబర్ బజార్: హైదరాబాద్-12.
(SABA)

ప్రకటన

సి. జి. కీర్తికర్, కె. రాఘవన్ నాయర్, సి. సన్యాసిరావుగారలు రంగంపేట, వరంగల్ లోయున్న మా సర్వీసు స్టేషనులో 1-6-1963 నుంచి యుద్యోగములలో లేరు. వారికి మా సర్వీసు స్టేషన్‌నకు ఎంత మాత్రము సంబంధము లేదు. ఎవరైనను వారలతో ఏవిధమైన వ్యవహారములు జరిపినను అట్టిది వారి స్వంత బాధ్యత మీదనే యుండగలదు.

మడూరి మోటార్స్ తరపున
బషీర్‌బాగ్, హైదరాబాద్
తేది: 7-6-1963
భాగస్వామి

బోర్డు ఆఫ్ రెవెన్యూ ఆంధ్రప్రదేశ్

Desion No. 9/1960

హకీం మహమద్ అబ్దుల్ మతీద్‌ఖాన్ .... పిటిషనర్.

బనాం

గంగు లక్ష్మీనర్సింహారెడ్డి వ ఇతరులు .... రెస్పాండెంట్లు.

ఇందు మూలముగా తెలియపరుచునది ఏమనగా జి. లక్ష్మీనర్సింహారెడ్డి రెస్పాండెంటు చనిపోయినందున వారి కాయం ముకాం వారి సహోదరులగు శ్రీ రాజరెడ్డి వ శ్రీ చంద్రారెడ్డి ఆత్మకూరు తా॥ రామన్నపేట జిల్లా నల్లగొండ గార్లను చేయనైనది. తారీఖు పేషి పై కేసులో 15-6-1963న వున్నది. కావున తారీఖు పేషినాడు 11-00 గంటలకు బోర్డు ఆఫ్ రెవెన్యూలో హాజరుకాగలరు. లేని యెడల ఏకతర్వా కార్యాయి కాగలదు.

ఇట్లు
వేముగంటి మాధవరావు, అడ్వొకేట్.
(By order of Board)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
కిన్నెరసాని ప్రాజెక్టు

రెండవసారి టెండరుప్రకటన

ఈ క్రింది పనులు చేయుటకు రిజిష్టర్డు రాష్ట్ర పి. డబ్ల్యు. డి. రైట్లేసు కేంద్ర పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లనుండి మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థలనుండి (Firms of Repate) సీల్డు టెండర్లు క్రింద సంతకముచేసిన వారిచే పిలువబడుచున్నవి. ఈ పని కిన్నెరసాని ప్రాజెక్టు యానుబెడ్ జి॥ ఖమ్మంవద్ద చేయబడును.

వరుస సంఖ్య	పని పేరు	దాదాపు గుత్తా మొత్తం	గుత్తా వివరం	ధరావతు రకము	పనిపూర్తి చేయు కాలము	టెండరు డాక్యుమెంట్ల విలువ	టెండరు అమ్మబడు తేదీలు	టెండర్లు స్వీకరింపబడు ఆఖరు తేది	వివరములు
1	2	3	4	5	6	7	8	9	10
1.	(Spillway Body Wall) స్పిల్ వే బాడి వాలు. పునాది త్రవ్వకము గొలుసు 42.60 నుండి 49.50 వరకు	రు. 2,12,000/-	K-2	రు. 5,300/-	(8) నెలలు	రు. 16-32	10-6-1963 నుండి 19-6-1963 వరకు	20-6-1963 3-30 గం॥కు	

1. టెండరు డాక్యుమెంట్ల విలువ మనిఆర్డర్ ద్వారా కాని, రొక్కంగాగాని చెల్లించవచ్చును. కాలము నెం. 7లో తెలుపబడిన డాక్యుమెంట్ల విలువ సేల్సుటాక్స్‌తో కూడియున్నది.
2. టెండరు డాక్యుమెంట్లు ఈ క్రింద సంతకము చేసినవారి ఆఫీసునుండి 10-6-1963 నుండి 19-6-1963 వరకు ఆఫీసు వ్యవధి సమయములో పొందవచ్చును.
3. ప్రతి టెండరు ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్సు సర్టిఫికెటులోసహా పంపించవలయును. లేనిచో అట్టి టెండర్లు స్వీకరింపబడవు.
4. పని ఎమ్. డి. ఎస్. ఎస్. లో వివరించిన ప్రకారము చేయబడును.
5. టెండర్లు అఖరు తేది 20-6-1963 సాయంత్రము 4 గం॥లకు తెరువబడును.

ఆర్. జి. బోర్‌గాంకర్
సూపరింటెండింగ్ ఇంజనీయర్
టి. ఐ. పి. సర్కిల్, పి. డబ్ల్యు. డి.
నారాయణగూడ, హైదరాబాద్ (ఆం. ప్ర)



పిప్ చల్లి
అవి ఎట్లు
చస్తయో చూడండి

బాంబె కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్.
B.C. 592 EVERGREEN

తగ్గింపు రేట్లపై
జూన్ 10, 11, 12, 13 తేదీలు:

నటరాజ్‌లో
ప్రతిరోజు సా॥ 2-30
ప్రత్యేక మాట్నీలు.
విజయ వారి:
చంద్రహారం
(తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, శ్రీరంజని, రేలంగి.

8వ సంయుక్త వారం
అనుపమ ఫిల్మ్స్:
లండూజోడూ
(తెలుగు)
తా: జగ్గయ్య, జమున, గుమ్మడి, మణిమాల.
కమల్-హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
4 వ వారం:
శ్రీరామా-వరంగల్
—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

పోస్టు గ్రాజ్యుయేట్ల సీనియార్టి లిస్టు

హైద్రాబాదు, జూన్ 9

విద్యాశాఖలో పనిచేయుచున్న పోస్టు గ్రాజ్యుయేట్ ఉపాధ్యాయుల జాబితాను విషయములవారీగా తయారుచేసి, విద్యాశాఖ డైరెక్టరుకు జూన్ 18 న సమర్పించుటకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము కృషి చేయుచున్నది.

వివరములకు సంబంధించిన "ప్రోఫార్మా"లను వ్యక్తిగతముగా తెలంగాణాలోని అందరు పోస్టు గ్రాజ్యుయేట్లకు సంఘమునే పంపబడినట్లు తెలియుచున్నది. వివరములను పూర్తి చేసి శ్రీ ఎం. ఎన్. అన్నారి, ఉపాధ్యక్షుడు, రాష్ట్రోపాధ్యాయసంఘము, మల్టిపర్పస్ హైస్కూల్, కరీంనగర్ అడ్రసుకు జూన్ 15 లోపుగ పంపుమని రాష్ట్రోపాధ్యాయ సంఘము కోరుచున్నది.

నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయ శిక్షణ సౌకర్యాలు రద్దు

హైద్రాబాదు, జూన్ 9

ప్రస్తుత విద్యాసంవత్సరము నుండి నల్గొండ జిల్లాలో సర్వీసులలో ఉన్న ఉపాధ్యాయులకు శిక్షణ సౌకర్యాలు రద్దుచేయబడ్డాయని తెలుస్తున్నది.

ఇంతవరకు నల్గొండలోని గొల్లగూడలోని ప్రభుత్వ టీచర్ శిక్షణ పాఠశాల సంవత్సరమునకు సుమారు 100 ఉపాధ్యాయుల చొప్పున సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు 1 సంవత్సరము శిక్షణయిస్తూ ఉండెననియు, యీ సంవత్సరమునుండి ఆ కేంద్రములో "ఫ్రెషర్స్"ను మాత్రమే చేర్చుకోవలసిందని ఆదేశము వచ్చినదని వార్త.

నల్గొండలోని సహకార పాఠశాలలో యితరవారు "ఫ్రెషర్స్"కు ఉపాధ్యాయ శిక్షణ నిచ్చే తరగతులను గొల్లగూడ పాఠశాలకు తరలించబడినవి.

నల్గొండ జిల్లాలో 160 మంది ఉపాధ్యాయులకు మించిన సంఖ్యకు శిక్షణావకాశాలు కలిగింపవలసిఉండగ, యీ చర్య ఉపాధ్యాయులకు తీవ్ర అసంతృప్తి కలిగించింది.

వనపర్తి, జనగాం మొదలగుచోట్ల "ఫ్రీషర్స్"కు ట్రెయినింగ్ రద్దుచేయబడి, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చే ప్రాధాన్యత గుర్తింపబడింది.

ఈ సంవత్సరం నుండి నివ తరగతి ఇంగ్లీషుభాషా భోధనపై ప్రవేశపెట్టు దృష్ట్యా, సర్వీసులో అనుభవం గణించిన మెట్రిక్యులేటు ఉపాధ్యాయులే ఇట్టి నిర్వహణకు అవసరమై యుండగ, అకస్మాత్తుగా రద్దుచేయబడడం ద్వారా యేర్పడిన పరిస్థితినిరాష్ట్రోపాధ్యాయ సంఘము విద్యాశాఖకు నివేదించింది.

అమానుష హింసాకాండ

[స్వస్థలాలనుండి వేలకు వేలమంది ఆఫ్రికనులచే తరిమివేయు: ఆఫ్రికనులు దుర్భర దారిద్ర్యానికి, దారుణ నిరుద్యోగానికి బలి చెయ్యబడుచున్నది వీరికి? వారు చేసిన "నేరం" ఏమిటి? నివసిస్తున్న చోట "నట్టగ" బోధపడేలా మహాపరాధమా?]

దక్షిణాఫ్రికా ప్రభుత్వాధికారి ఎవరయినా, ఒక ఆఫ్రికన్ వాసి, ఆ వ్యక్తి నివసిస్తున్న స్థలాన్ని, పనిచేసుకొంటున్న చోటునూ విడిచిపెట్టి వెళ్లమంటే మారు మాటాడటానికి ఆస్కారం లేదు.

ఆ వ్యక్తి పాస్‌పోర్టుమీద "బహిష్కృతుడు" అన్న చోట అధికారి చిట్టి పెట్టేస్తాడు అంతే. ఆ వ్యక్తిని వీధిలో తీసుకొనిపోయి ముసురుకున్న వన్నమాటే. తను నివసిస్తున్న పట్టణాన్ని, ఇల్లు వాకిలిని, చేసుకుంటున్న పనిని విడిచిపెట్టి బోధలసిందే.

పొట్టచేత బట్టుకొని ఊరూరు తిరుగుతూ ఆకలిమంటలకు ఆహుతి కావలసిందే ఇదివరలో పురుషులకుమాత్రమే ఈ దుస్థితి సంప్రాప్తమవుతుండేది. ఇప్పుడు స్త్రీలు, పిల్లలు కూడా ఈ కఠోర బాధలకు గురిచెయ్యబడుతున్నారు.

ఒక పట్టణంనుంచి ఈ విధంగా వెళ్లగొట్టబడిన వ్యక్తి ప్రత్యేక ప్రాంతాలకు, ఆఫ్రికనుల ఆవాసాలకు వెళ్ళిపోవాలి. కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న చోటును విడిచి, తను పుట్టిన చోటున్న ఆ ప్రాంతంలోనే మట్టిపోవాలి.

కర్మాగారాలు, పరిశ్రమలు, ఉద్యోగాలు, పాఠశాలలు ఏవీలేని ఆ ఆవాసజీవితానికి ఏ నరకమూ సాటిరాదు. దున్నుకొను పొలం ఉంటుంది. కానీ దానిమీద ఆధారపడిన వాళ్ళకు నిలువనీడ ఉండదు.

ఈ విధంగా నిరాశ్రయులై, నిర్వాసులై, నిరుద్యోగులవుతున్న వారిసంఖ్య ఆ దక్షిణాఫ్రికా రిపబ్లిక్ లో అత్యధికమవుతున్నది. జాతి వివక్షలు, విద్వేషాలు దుర్సహమవుతున్నాయి.

ఉదాహరణకు రుసెఫ్ బెర్గులోపుట్టిన ఇసాక్ మొగతోసిని తీసుకొండి. ఆయన జొహాన్స్ బెర్గుకు 30 మైళ్ళ దూరంలో ఉంటున్నారు. పదహారేళ్ల బట్టి అక్కడ పనిచేసుకుంటూ, ఒక టోపాసెస్ బెర్గు వాస్తవ్యురాలిని పెళ్లాడారు. సుఖంగా బ్రతుకుతున్న ఆ దంపతులు యిప్పుడు అలెగ్జాండ్రా అనే ప్రత్యేక ప్రాంతానికి వెళ్ళాలన్నారు అధికారులు.

మొగతోసీ చట్టవిరుద్ధంగా ఈప్రాంతంలో నివసిస్తున్నట్టు ఆయనమీద ఆరోపణ వచ్చింది. ఒక న్యాయవాది, మొగతోసీ ఈ ప్రాంత స్థిరవాసేనని, ఆయన వర్తన మంచిదేనని బహిష్కరణ ఉత్తరువులు రద్దుపరచబడాలని వాదించారు.

ఆ దంపతులకు ఒక బిడ్డకూడా. ఈ విధంగా అక్రమంగా వెళ్ళగొట్టబడితే వాళ్ళు ఏమైపోవాలి? కేసు విచారణ చేస్తున్న న్యాయమూర్తి, న్యాయవాది ధ్రువీకరణలను కాదనలేదు.

అయినా మొగతోసీ అపరాధేనని తీర్పునిచ్చి, మొగతోసీని రుస్టెన్ బెర్గుకు వెళ్ళిపొమ్మనీ, ఆయన భార్యను ఎక్కడికైనా బంధువులవద్దకు పంపించి వెయ్యమనీ ఆదేశించారు.

"ఇక్కడఉండటానికి వీళ్ళకువాళ్ళకు లేదు!" అదే శాసనం. ఇంక దానికి ఎదురులేదు. అంతేనా?

సామ్యూల్ సుకుజేలా అన్న ఒక యువకుడు టోపాసెస్ బెర్గులోనే ఉంటూవచ్చారు. ఆయన వెళ్ళిచేసుకొనటానికి ఉత్తర ట్రాన్స్‌వాల్ ప్రాంతానికి వెళ్ళివచ్చారు.

నవ దంపతులు తిరిగి తమ ఇంటికి వచ్చేటప్పటికి స్థానిక పురపాలకసంఘం సామ్యూల్ టోపాసెస్ బెర్గులో ఉండటానికి వీలులేదన్నది. భర్తకే తలదాచుకోను వీడలేదంటే ఇంక భార్య మాట చెప్పనక్కరలేదు.

సామ్యూల్ నిజానికి టోపాసెస్ బెర్గులోనే పుట్టారు. కానీ ఆసంగతిని గుర్తించేవారుకు ఏదీ? చట్టం చట్టమే. అది అనుల్లంఘనీయం. "నీకు ఆ మండలంలో ఉండటానికి వీలులేదు!"

విసిగొట్టబడుతున్న భార్యాభర్తలు, పెన్షన్ లేని పెన్షనర్లు, నిర్వాసులై పోతున్న వితంతువులు ఎంతోమంది. లోకిపోయే అన్న ఒకవితంతువు ఆమె నివసిస్తున్న గృహాన్ని విడిచిపెట్టిపోవాలని మూడు సార్లు ఆజ్ఞాపించబడ్డారు.

ఆవిడ అందుకు నిరాకరించటంతో మూడుసార్లు కారాగారవాసం చెయ్యవలసి వచ్చింది. చివరి సారి జైలునుంచి తిరిగి వచ్చేటప్పటికి ఆ ఇంట్లో కాపురం దిగి వున్నది.

ఇంక అతని ముగురు బిడ్డలతో బస్తీటా ల్యాండుకు వెళ్ళిపోక తప్పలేదు.

దక్షిణాఫ్రికా అధికారులు పట్టపగలే చుక్కలు పొడిపిస్తున్నారు. ఒక వితంతువును పద్నాలుగు రోజులలో తిరిగి వెళ్లాలమన్నారు. లేకపోతేఆవిడ ఉంటున్న గృహాన్ని ఖాళీచేయక తప్పదని బెదురుపెట్టారు.

టోపాసెస్ బెర్గును విడిచిపెట్టి పొమ్మని ఒక యువకుడు నెల్సన్ అన్న వ్యక్తి ఆదేశించబడినప్పుడు, దసితోచని నిస్సహాయజగకమైన పరిస్థితిలో పైలుకిందపడి మరణించాడు.

ఈ యువకుడికి అతనకు తెలుగుతెలల క్రితమే ఉద్యోగం పోయింది.

ఇటువంటి దుఃఖ సాగరాలు ఒకటికాదు, రెండుకాదు, వేలకు వేలున్నాయి. రాతిగుండెలను కూడా కరిగించి వేసే ఈ దుర్భర దారిద్ర్య సంబంధిత పరిస్థితి నిజమైన బోధపడటం మానవతకే తలవంపు అనుకున్నది.

అస్సాం, నేపాల మధ్య సన్నిహిత సంబంధాలు అవసరం: నెహ్రూ

తేజ్‌పూర్, జూన్ 9

నేపాల్, అస్సామ్ రాష్ట్రాల మధ్య సన్నిహితసంబంధం ఉండాలనీ, ఈ రెండుభాగాలనుంచి ఏకీకరణచేసే ఎట్టి ప్రతిపాదన అయినాసరే నేపాలీప్రజల అభీష్టంపైనే జరగవలసి ఉంటుందని ప్రధాని నెహ్రూ అన్నారు. ఇర్కడొక పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, లోకసభలో ఒక సభ్యుడు ఒక ప్రతిపాదన చేయగా దాన్ని తాను వ్యతిరేకించానని, ఎద్దుకంటే, పాత సమస్యలను పరిష్కరించకమునుపే కొత్త సమస్యలు తలఎత్తే ఎట్టి చర్యను ప్రభుత్వం కైకొనదలచలేదని అన్నారాయన.

నేపాలు ప్రత్యేకమైన సమస్యలు న్నాయి. వాటిపై ప్రత్యేక శ్రద్ధ కైకొనవలసిఉన్నదన్నారు.

నేపాలు కమ్యూనిస్టులను మెరుగు పరచడానికి ప్రధానమంత్రి అంగీకరించారు. అయితేనేపాలో ఎక్కువైనా సరే అధునాతన భారీ విమానాన్ని యీ సంవత్సరం నిర్మించే ప్రతిపాదనను ఆయన త్రోసిపుచ్చారు.

నేపాలోపల, బయలలోర్డు కమ్యూనిస్టులను అభివృద్ధి పరచడానికి ఎక్కువశ్రద్ధ కైకొనాలని ప్రధాని అన్నారు.

వెంటనే చైనాదురాక్రమణ జరిపే అవకాశంలేదని ప్రధాని అన్నారు. అయితే చైనీయుల విషయంలో జోస్యం చెప్పలేమనీ అందుకొరకు ప్రతిక్షణం అప్రమత్తులుగా ఉండాలని ప్రధాని అన్నారు. నార్త్ ఫ్రాంటియర్ లోని అన్నిశాఖలకు దేవనాగరి లిపి వాడటంపట్ల నెహ్రూ సుముఖత ప్రదర్శించారు.

నాగా ప్రాంతంలో పరిస్థితి కొంత మెరుగుఅయిందనీ, అయితే దాన్ని విద్రోహచర్యలు అక్కడకూడా జరుగుతూ ఉన్నట్లు తెలుస్తున్నవన్నారు.

అస్సాం భూభాగంలోనికి పాకిస్తానీయుల అక్రమ ప్రవేశం పై మాట్లాడుతూ, పత్రికలలో ప్రచురితమవుతున్న వార్తలు అత్యుక్తితో కూడుకొని ఉంటున్నాయని ప్రధాని నెహ్రూ అన్నారు.

గత దశాబ్దముగా అస్సాంలోకి పాకిస్తానీయులు దొంగచాటుగా ప్రవేశిస్తున్నారనీ. అయితే అస్సాంరాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు కైకొంటున్న దన్నారాయన.

నేడే భద్రతామండలి సమావేశం

యెమెన్ పరిస్థితులపై చర్చ

ఐక్యరాజ్యసమితి, న్యూయార్కు, జూన్ 9

ఎమెన్‌లో యేర్పడ్డ పరిస్థితులను గురించి చర్చించుటకై సమితి భద్రతా సంఘం సమావేశం యీ నెల 10 వ తేదిన జరుగుతుందని నిన్న యిక్కడ అధికారికముగా ప్రకటించబడినది ఘనాకు చెందిన శ్రీ ఎకెస్సాన్ స్లిమ్ సేకై సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. సోవియట్ యూనియన్ అభ్యర్థనపై ఈ సమావేశం యేర్పాటు చేయబడినది.

బాకారంలోని యూత్ మ్యూజికల్ సంఘం కార్యవర్గం

హైద్రాబాదు, జూన్ 8

బాకారంలోని యువకుల మ్యూజికల్ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ వి. రాములు అధ్యక్షతన జరిగింది. పదవీ విరమణ చేస్తున్న కార్యదర్శి శ్రీ టి. రత్నం 1962-63 సంవత్సరపు నివేదిక చదివారు. దాని పై కొంత చర్చ జరిగింది 1963-64 సంవత్సరానికి ఈ క్రిందివారు అయా పదవులకు ఎన్నికైనారు:

శ్రీయుతులు బి. లక్ష్మీనారాయణ (ప్రెసిడెంట్); టి. రత్నం (ఉపాధ్యక్షులు); పి. ఆర్. సుందర్ కార్యదర్శి; కె. జాన్ సహాయ కార్యదర్శి; సుజానుల్లా బేగ్ ప్రచార కార్యదర్శి; టి. కమలనాథ్ కార్యదర్శి; పి. బాబు కోశాధికారి; కార్యవర్గ సభ్యులు: కె. మోహన్ రెడ్డి, కె. రాంచందర్; మూలక్ నాథ్, నరసింగ్ రావు, ప్రకాశ్, పాల్, అల్యాబాలాప, రాంచందర్ రావు, జాన్సన్ పాండు.

ఎయిడెడ్ పాఠశాలలో మేనేజ్‌మెంట్ అక్రమాలను అరికట్టాలి

విద్యామంత్రి విజ్ఞప్తికు ఉపాధ్యాయ సంఘం రాయబారం

హైద్రాబాదు, జూన్ 9

హైద్రాబాదు ఎయిడెడ్ మరియు ప్రయివేటు ఎంతశాలల ఉపాధ్యాయుల గిల్డు ఉపాధ్యక్షులు శ్రీ జె. వి. అయ్యంగారు, కార్యదర్శి డి. వెంకటాచారి మూర్తి, కార్యవర్గ సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచారి నిన్నటి రోజున రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును కలిసికొని ఎయిడెడ్ పాఠశాలలలో ఉపాధ్యాయుల యిక్కట్టులను గురించి చర్చించి ఒక మెమొరాండమును సమర్పించారు.

విద్యామంత్రి విజ్ఞప్తిపత్రంలోని అంశాలను పరిశీలించి తగుచర్య తీసికొనుమని వాగ్దానము చేశారు.

విజ్ఞాపన పత్రములో ఎయిడెడ్ పాఠశాలలలో మేనేజ్‌మెంట్ యిష్టాను సారము ప్రతిసంవత్సరము నియమింపబడి, పునర్నియమింపబడుతున్నారనియు, వీరిని ఆయా పాఠశాలలలో శాశ్వతం చేయాలనియు, రిజిస్ట్రేషన్ నియమాల ప్రకారము ఉపాధ్యాయులకు వేతనము లిచ్చేటందుకు వీలుగా మేనేజ్‌మెంట్లకు ప్రభుత్వము వలసిన గ్రాంట్లను మంజూరు చేయాలనియు, ఎయిడెడ్ గ్రామ్యుయేట్లలో విపరీతంగా పోస్టులు సెలక్షన్ గ్రేడు రు. 180-375 కు మార్చాలనియు అర్థించబడినది.

సమగ్రమైన "ఎజ్యుకేషన్ కోడ్"ను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము ఆలోచిస్తున్నదని విద్యామంత్రి చెప్పడించారు.

ఈలోపుగా ఉపాధ్యాయుల గిల్డు ఒక ప్రత్యేక కమిటీద్వారా ఎయిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయుల యిక్కట్టులను గురించి చర్చించి ఒక మెమొరాండమును సమర్పించారు.

విద్యామంత్రి విజ్ఞాపన పత్రంలోని అంశాలను పరిశీలించి తగుచర్య తీసికొనుమని వాగ్దానము చేశారు.

విజ్ఞాపన పత్రములో ఎయిడెడ్ పాఠశాలలలో మేనేజ్‌మెంట్ యిష్టాను సారము ప్రతిసంవత్సరము నియమింపబడి, పునర్నియమింపబడుతున్నారనియు, వీరిని ఆయా పాఠశాలలలో శాశ్వతం చేయాలనియు, రిజిస్ట్రేషన్ నియమాల ప్రకారము ఉపాధ్యాయులకు వేతనము లిచ్చేటందుకు వీలుగా మేనేజ్‌మెంట్లకు ప్రభుత్వము వలసిన గ్రాంట్లను మంజూరు చేయాలనియు, ఎయిడెడ్ గ్రామ్యుయేట్లలో విపరీతంగా పోస్టులు సెలక్షన్ గ్రేడు రు. 180-375 కు మార్చాలనియు అర్థించబడినది.

సమగ్రమైన "ఎజ్యుకేషన్ కోడ్"ను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము ఆలోచిస్తున్నదని విద్యామంత్రి చెప్పడించారు.

ఈలోపుగా ఉపాధ్యాయుల గిల్డు ఒక ప్రత్యేక కమిటీద్వారా ఎయిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయుల సర్వీసు పరిస్థితులను సంబంధించిన వివరములు సేకరించుటకు ప్రయత్నించుచున్నది.

నాన్‌గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులకు హెచ్.ఎమ్. అలవెన్సు రద్దు

హైద్రాబాదు, జూన్ 9

ఏప్రిల్ 1963 నుండి నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు జరుపబడుతున్న ప్రత్యేక వేతనము ప్రభుత్వము రద్దు చేసినట్లుం తద్వారా ఏప్రిల్ నెల వేతనములనుండి నాన్‌గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు జీతములతోరు.40, ప్రధానోపాధ్యాయుల అలవెన్సు అకౌంటెంట్ జనరల్ నెలవేతనములు తగ్గింపు చేస్తూ బిల్లులు ప్యాసు చేసినట్లు తెలియుచున్నది.

ఎట్టి కారణములు ముందుగా తెలుపకుండానే యీఅలవెన్సు రద్దుచేయుటపట్ల నాన్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులలో తీవ్ర సంచలనము కలిగింది.

నగరమున వెయ్యిమంది జిల్లాల పాఠశాలలను నిర్వహిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి, ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్, విద్యాశాఖ డైరెక్టర్ ఇత్యాది కార్యాలయముల పని భారముతో క్రుంగుచు, డ్రాయింగ్ ఆఫీసర్లుగా పనిచేయుచున్న నాన్‌గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు నిర్వహించుటకై యేర్పాటు చేయబడిన యీ అలవెన్సు రద్దుద్వారా నిరుత్సాహక పరిస్థితి యేర్పడినదని తెలియుచున్నది.

జనరల్ జె.ఎన్.చౌదరి

రాయల్ నేపాలీస్ ఆర్మీ గౌరవ జనరల్‌గా నియమకం

ఖాట్మండ్, జూన్ 9

నేపాల్ రాజు మహేంద్ర గతరాత్రి యిక్కడ భారతీయ సైన్యాధిపతి జనరల్ జె.ఎన్.చౌదరిని రాయల్ నేపాలీస్ ఆర్మీకి గౌరవజనరల్‌గా నియమించారు. ఈ సందర్భములో నేపాల్ మంత్రిమండలి అధ్యక్షులు డా॥ తులసీరి మేజర్ చౌదరి గౌరవార్థం విందు చేశారు. ఈ సమయంలో నేపాల్ మార్షల్ కైసర్ సంషీర్, నేపాల్ రాజప్రతినిధులు నేపాలీ జనరల్స్ సమక్షములో జనరల్ చౌదరికి యీనియామకముచేశారు. నేపాల్ రాజు మహేంద్ర స్వయముగా భారత సైన్యాధిపతికి నేపాలీ జనరల్ ఉపయోగించే కత్తిని బహూకరించారు. జనరల్ చౌదరి తమకు నేపాల్ రాజుజరిపిన ఘన గౌరవమునకు కృతజ్ఞతలు తెలిపారు.

రాయు, ప్రకాశ్, పాల్, అల్యాబాలాప, రాంచందర్ రాయు, జాన్సన్ పాండు.

నేడే భద్రతామండలి సమావేశం

యెమెన్ పరిస్థితులపై చర్చ

ఐక్యరాజ్యసమితి, న్యూయార్కు, జూన్ 9

ఎమెన్‌లో యేర్పడ్డ పరిస్థితులను గురించి చర్చించుటకై సమితి భద్రతా సంఘం సమావేశం యీ నెల 10 వ తేదిన జరుగుతుందని నిన్న యిక్కడ అధికారికముగా ప్రకటించబడినది ఘనాకు చెందిన శ్రీ ఎకెస్సాన్ స్లిమ్ సేకై సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. సోవియట్ యూనియన్ అభ్యర్థనపై ఈ సమావేశం యేర్పాటు చేయబడినది.

బాకారంలోని యూత్ మ్యూజికల్ సంఘం కార్యవర్గం

హైద్రాబాదు, జూన్ 8

బాకారంలోని యువకుల మ్యూజికల్ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ వి. రాములు అధ్యక్షతన జరిగింది. పదవీ విరమణ చేస్తున్న కార్యదర్శి శ్రీ టి. రత్నం 1962-63 సంవత్సరపు నివేదిక చదివారు. దాని పై కొంత చర్చ జరిగింది 1963-64 సంవత్సరానికి ఈ క్రిందివారు అయా పదవులకు ఎన్నికైనారు:

శ్రీయుతులు బి. లక్ష్మీనారాయణ (ప్రెసిడెంట్); టి. రత్నం (ఉపాధ్యక్షులు); పి. ఆర్. సుందర్ కార్యదర్శి; కె. జాన్ సహాయ కార్యదర్శి; సుజానుల్లా బేగ్ ప్రచార కార్యదర్శి; టి. కమలనాథ్ కార్యదర్శి; పి. బాబు కోశాధికారి; కార్యవర్గ సభ్యులు: కె. మోహన్ రెడ్డి, కె. రాంచందర్; మూలక్ నాథ్, నరసింగ్

విద్యుచ్ఛక్తిబోర్డు పునర్వ్యవస్థీకరణ

కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని శ్రీ జె. వి.

హైద్రాబాదు, జూన్ 9

గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా కార్యక్రమాన్ని పరిశీలన త్వరితముగా అమలు పరచుటకై రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డుకు అదనపు మొత్తాలను మంజూరు చేసి ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావు విన్నవించారు.

ఈ మొత్తాల మంజూరు విషయంలో తామిదివరకే ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపామనీ, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ పి. జి. రాజును కలిసికొని ఎయిడెడ్ పాఠశాలలలో ఉపాధ్యాయుల యిక్కట్టులను గురించి చర్చించి ఒక మెమొరాండమును సమర్పించారు.

విద్యామంత్రి విజ్ఞాపన పత్రంలోని అంశాలను పరిశీలించి తగుచర్య తీసికొనుమని వాగ్దానము చేశారు.

విజ్ఞాపన పత్రములో ఎయిడెడ్ పాఠశాలలలో మేనేజ్‌మెంట్ యిష్టాను సారము ప్రతిసంవత్సరము నియమింపబడి, పునర్నియమింపబడుతున్నారనియు, వీరిని ఆయా పాఠశాలలలో శాశ్వతం చేయాలనియు, రిజిస్ట్రేషన్ నియమాల ప్రకారము ఉపాధ్యాయులకు వేతనము లిచ్చేటందుకు వీలుగా మేనేజ్‌మెంట్లకు ప్రభుత్వము వలసిన గ్రాంట్లను మంజూరు చేయాలనియు, ఎయిడెడ్ గ్రామ్యుయేట్లలో విపరీతంగా పోస్టులు సెలక్షన్ గ్రేడు రు. 180-375 కు మార్చాలనియు అర్థించబడినది.

సమగ్రమైన "ఎజ్యుకేషన్ కోడ్"ను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము ఆలోచిస్తున్నదని విద్యామంత్రి చెప్పడించారు.

ఈలోపుగా ఉపాధ్యాయుల గిల్డు ఒక ప్రత్యేక కమిటీద్వారా ఎయిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయుల సర్వీసు పరిస్థితులను సంబంధించిన వివరములు సేకరించుటకు ప్రయత్నించుచున్నది.

బొకారో ఉక్కు కర్మాగారం

నిలియుడత త్వరలో స్థాపనకు ప్రయత్నం

కలకత్తా, జూన్ 9

బొకారో ఉక్కు కర్మాగారాన్ని సన్నరచనిలోని ప్రవర్తనంవాటి లక్షలదని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యం నేడు అన్నారు.

వీలయినంత త్వరలో బొకారో ఉక్కు కర్మాగారాన్ని చేపట్టడం అందరికి లాభకరమన్నారు. బొకారో కర్మాగార స్థాపన నిర్ణయాన్ని ప్రభుత్వం వదులుకోలేదు. ఈ కర్మాగారం స్థాపించ బడుతుంది అని వీరు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఇరాన్‌లో కలతలను రేపడానికి విదేశీ ప్రోత్సాహం

ఇరాన్ రాజు వెల్లడి

టెహరాన్, జూన్ 9

ఒక విదేశీ రాజ్యం ఇరాన్‌లోని టెహరాన్ తనితర పట్టణాలలో కలతలను రేపడానికి పాలా ధనాన్ని ఖర్చుపెట్టడని ఈదేశం ప్రోత్సాహం వల్లనే గతవారం టెక్కు ప్రదర్శనలు టెహరాన్‌లోను ఇతరత్రాను జరిగాయని ఇరాన్ రాజు ప్రకటించాడు.

హమదాన్‌లో ధూమపాన పంపకం కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ అరెస్టుచేయబడిన ప్రదర్శకులు కొందరు ఈ అంశాన్ని అంగీకరించారని, వారికి ఎంతడబ్బు ముట్టజెప్పినది వెల్లడించారని ఇరాన్ రాజు తెలిపారు.

మతమాధ్యం బనికిరాదని ఆధునిక పరిపాలన పరిణామాలు శీర్ణించుకొనదని ఏదేశముగూడా మనగలుగ లేదని గత బుధవారం జరిగిన సంఘటనలు ఇస్లామతసిద్ధాంతాలకే విరుద్ధమని అన్నారు వీరు. ఈ విప్లవాన్ని పురోగమనాన్ని ఎవరూ నిరోధింపజాలరని హెచ్చరించారు.

ఢిల్లీకి జనరల్ చౌదరి రాక

న్యూఢిల్లీ, జూన్ 9

నేపాల్‌లో ఆరురోజుల పర్యటనను పూర్తిచేసుకొని భారత సాయుధ బలాల ప్రధానాధికారి జనరల్ జె. ఎన్. చౌదరి నేడు ఢిల్లీకి తిరిగి వచ్చారు. వీరు నేపాల్ సైనికసాయకులతోను, రాజుతోను ఉభయ దేశాలకు ప్రయోజనకరమయిన సైనిక అంశాల చర్చించారు.

(మొదటిపేజీతర్వాయి)

యునైటెడ్ స్టేట్స్ బ్రిటన్‌ల సహాయాన్ని కోరగా అవి "మీ ప్రదేశం, మీ దేశం" భరిస్తున్న భారమేమిటి, సైనికపరంగా మీ రక్షించుకోవడానికి ఎంత భారాన్ని వహిస్తున్నారని ప్రశ్నించే వారని ఇపుడు ఆలోచనలు మనము చేస్తున్న కృషిని గమనిస్తున్నారని పరోక్షముగా అన్నారు.

సారవాక్ అడవులలో 69 మంది చైనా యువకుల అరెస్టు

కుచింగ్, జూన్ 9

సారవాక్ సరిహద్దు అడవులలో ప్రస్తుతం వ్యవస్థీకులై గాలిస్తున్న భద్రతాదళాలు 69 మంది చైనా యువకుల అరెస్టుచేశారు. వీరిలో పదుగురు యువతులు గూడా కలరు. వీరిలో 20 మంది వద్ద సారావాక్ వారుపడుమగు యునైటెడ్ పీపుల్స్ క్యాడ్రిలు కొరకాయట. ఈరవరం మలేసియా ఫెడరేషన్ నిర్మాణాన్ని వ్యతిరేకించేది.

ముగ్గురుగజదొంగలవధ

గ్వాలియర్, జూన్ 9

పెద్దబందిపోటుదొంగగిర్ధారీలాలియా ఆతని అనుచరులు నుగురు ఇద్దరుపోలీసులు కాల్చివేసినారు. గిర్ధారీలాలియాను పట్టి ఇచ్చినవారికి పోలీసులు రు. వెయ్యి బహుమతి ప్రకటించి ఉండిరి. పోలీసులకు ఈ దొంగలవద్ద ఒక రైఫిల్ 51 తోటాలు, 2 బ్రీచ్‌లోడ్ తుపాకులు పట్టుబడినవి.

17 వ వారం
అమరగానంవిని ఆనందించండి.
సప్పు పిక్చర్స్ వారి:
తాజ్ మహల్
(ఈస్టుమన్ కలర్)
తా: దిలీప్‌కుమార్, ప్రదీప్‌కుమార్, రెహమాన్, వీణ, జతిన్, జీవన్, పాలెన్, మినోమోతాజ్.
ప్రభాత్-హైద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30
—విజయ రిలీజ్.

11 వ వారం
బసంత్
హైదరాబాద్
నటరాజ్
సికింద్రాబాద్
లలితా చిత్ర నిర్మాణ సంస్థ
అమరశిల
నిర్మాత: ఎన్.కరుణాకర్ రెడ్డి
దర్శకత్వం: ఎన్.పుల్లయ్య, కె.విశ్వనాథ్
సంగీతం: ఎన్.ఎస్.రావు
ప్రతి రోజూ 3 ఆటలు... 2 గం. 6 గం. 9.45 గం.
B3

నేడే ప్రారంభం
స్టైలో డ్రెస్
రెడీమేడ్ దుస్తులు, షోసిలు, రెయిన్‌కోట్లు, గొడుగులు
మొదలగు అన్ని రకముల వస్తువులు లభించు
అధునాతన కేంద్రం
సర్దార్ పటేల్ భవన్ — కోఠి ఎన్ స్టాండ్ పక్క
సుల్తాన్ బజార్ — హైద్రాబాద్.
నేటి ప్రారంభోత్సవమునకు
ఉదయం 10 నుండి సాయంత్రం 6 గం॥ వరకు
మిత్రులు, అభిమానులు ఆహ్వానం
(A. 2)

నేటిరాత్రి నేటిరాత్రి
వాసు ఫిల్మ్స్ (మద్రాసు)
"భరోసా"
తా: గురుదత్, అషాపరేఖ్, మహమూద్, సుఖాళోరు, ఓంప్రకాశ్, కన్హయలాల్, సుదీర్‌కుమార్, లలితాపవార్.
దర్శకత్వం: కె. శంకర్. లిరిక్స్: రాజేంద్రకృష్ణ సంగీతం: రవి.
రాయల్ హైద్రాబాద్ మనోహర్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం.
మరియు ముకరం చిత్రలేఖ రమేష్
జాల్నా బీదర్ నిజామాబాద్
13-6-63 నుండి: సాంధియా-బెంగుళూరు.
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

జూన్